వరంగల్ వార్త
బుధవారం 2, నవంబర్, 2022 16 పేజీలు

## కాటాపురం హాస్టల్ నిర్వహణ భేష్


ఏటూరునాగారం ఐటిడిఏ పీవో అంకిత్
2లో..

# సాగువైపు సాఫ్ట్‌వేర్లు


2 లో..

లింగాలఘణపురం, ప్రభాతవార్త:
లింగాలఘణపురం మండలం కొత్తపల్లిలో పేర్ల ప్రదీప్ సాఫ్ట్‌వేర్‌తో డ్రాగన్‌ఫ్రూట్ సాగుచేస్తున్నాడు. డ్రాగన్‌ఫ్రూట్ మంచి ఔషధంగా పనిచేస్తుంది. ఈ పండులో వ్యాధినిరోధక శక్తి అధికంగా ఉంటుందని ఆరోగ్యనిపుణులు సూచిస్తున్నారు. కిడ్నీ సంబంధ వ్యాధులకు, జీర్ణ సమస్యలకు ఈ పండు ఔషధంగా పనిచేస్తుందని, ఈ పంట రైతులకు దీర్ఘకాలిక ఆదాయాన్ని అందిస్తుందని ప్రదీప్ తెలిపారు. తెలంగాణలో ఈ పంట సాగువిస్తీర్ణం ఇప్పుడిప్పుడే పెరుగుతుందని, డ్రాగన్ ఫ్రూట్‌కుమార్కెట్‌లో మంచి డిమాండ్ ఉందన్నారు.

# రహదారిపైనే ధాన్యం కుప్పలు

2 లో..


- తరచు ప్రమాదాలకు జరుగుతున్న వైనం
- రాత్రి వేళల్లో వాహనదారుల ఇబ్బందులు
- ప్రారంభం కాని కొనుగోలు కేంద్రాలు
- కేంద్రాల వద్దనే రైతుల పడిగాపులు
- నిర్మాణాలకు నోచుకోని కల్లాలు

మారంగల్, ప్రభాతవార్త, :
రైతులు పండించేందుకు, విక్రయించేందుకు కష్టాలు తప్పడం లేదు. వరి ధాన్యంను అరబెట్టుకునేందుకు కల్లాలు లేక రోడ్ల పైనా పోసే పరిస్థితి నెలకొంది. ప్రతిసారి కల్లాలు లేక రైతులు వరి ధాన్యం కుప్పలను కేంద్రాల వద్ద లేక రోడ్ల పైనా పోసుకుంటున్నారు. రోడ్డు వెంట వెళ్లె వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. రాత్రి వేళల్లోన ప్రమాదాలు చోటుచేసుకున్న సంఘటనలు ఉన్నాయి. ఈజీఎస్ నిధుల ద్వారా రైతులు తమ పంట పొలాల వద్దనే కల్లాలు నిర్మించుకునే ఆవకాశం ఉన్నప్పటికి, కొత్త నిబంధనల మేరకు రైతులు నిర్మాణాలకు ఆసక్తి చూపడం లేదు.

## ప్రారంభమైన రాష్ట్రస్థాయి క్రీడలు


16లో..

కురవి, ప్రభాతవార్త:
విద్యార్థులలో దాగి ఉన్న క్రీడానైపుణ్యతను వెలికి తీయడం కోసం ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖ ద్వారా ఈ నెల 1వ తేది నుండి 4 వరకు నిర్వహించే రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలను మండలంలోని ప్రభుత్వ ఏకలవ్య మోడల్ గురుకుల పాఠశాల నందు మంగళవారం అధికారులు ప్రారంభించారు.


2 లో..

# ఆధ్యాత్మికం

## ఆరోగ్యాల మేళవింపు

## ఆహ్లాదకర వాతావరణం

## కార్తీకమాసంలో వనభోజనాలు

(పరకాల- ప్రభాతవార్త)
ఆధ్యాత్మికం, ఆరోగ్య శాస్త్రాల మేళవి ంపుగా మన పూర్వీకులు ఏర్పర్చినవే వనభోజనాలు. వనభోజనాలు, కేవలం కార్తీకమాసంలోనేఏర్పాటు కావడం వెనుక కూడా ఒక ప్రత్యేకత ఉంది. అంతకుముందు శ్రావణ, భాద్రపద మాసాలు వర్షరుతువు కావడం వల్ల ఆ నెలల్లో కురిసిఉ వర్షాలకు నేల మీద ఎన్నో మొక్కలు జీవం పోజుకొని కార్తీకమాసం వచ్చేసరికి చక్కగా పెరుగుతాయి.

# కానరాని కల్లాలు

మొదటి పేజీ తరువాయి...

దీంతో జిల్లాలో కల్లాల నిర్మాణం అంతంత మాత్రంగానే ఉన్నాయి. దానికి తోడు ప్రభుత్వం నిర్మాణాలు కొత్త నిబంధనలు తీసుకరావడంతో నిర్మాణాలు నిలిచిపోయాయి. ఈ సీజన్‌లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో రైతులు వరి ధాన్యం కుప్పల వద్దనే పడిగాపులు పడే పరిస్థితి నెలకొంది. వరి పంటను కోసిన వెంటనే పొలం వద్దనే ఉన్న కల్లం వద్ద ఆరబోసుకొని, తేమ రాగానే కేంద్రానికి తీసుకవచ్చేందుకు కల్లాలు నిర్మాణానికి ప్రభుత్వం నిధులు కేటాయించింది. మొదట రైతుల కల్లాలు నిర్మించుకునేందుకు అవగాహన లేకపోవడంతో రైతులు ముందుకు రాలేదు. అయినప్పటికి అధికారులు సదస్సుల ద్వారా అవగాహన కల్పించడంతో కొంత మంది మాత్రమే కల్లాల నిర్మాణాలు చేపట్టారు. ప్రతి యేటా వరి కోత సమయంలో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కల్లాలకు అనుమతులు ఇచ్చినా నిధులు సక్రమంగా రాకపోవడంతో నిర్మాణం దశలోనే నిలిచిపోవడంతో పలు సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. జూన్ వేసిన వరి కోతకు రావడతో పలు గ్రామాల రైతులు కోస్తున్నారు. ధాన్యం అరబోసేందుకు పొలాల్లో చోటులేకపోవడంతో, బురద ఉండడంతో ఎక్కువ



మంది రోడ్లపైనే అరబోస్తున్నారు. వరి కోతలు ఒకేసారి రావడంతో హార్వెస్టర్‌లకు కూడా డిమాండ్ పెరిగింది. దీంతో హార్వెస్టర్ యజమానులు ధరలను అమాంతం పెంచడంతో గంటలకు రూ.2500 నుంచి రూ.2800లకు పెంచారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, రైతులు పొలాల వద్ద కల్లాలు నిర్మించుకునేలా వారికి అవగాహన కల్పించి, నిర్మించుకున్నవారికి ఎలాంటి షరతులు పెట్టకుండా వెంటనే నిధులు విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# ఆధ్యాత్మికం

(మొదటి పేజీ తరువాయి..)

కార్తీకమాసంలో చీకటి పడిన తర్వాత కొంచెం చలి ప్రారంభమవుతుంది.కానీ పగలు అటు అటు ఎండ ఎక్కువగా లేకుండా ఇటు మంచు పడకు ండా ప్రకృతి ఎంతో ఆహ్లాదకరంగా ఉంటుంది.ఇటువంటి వాతావరణంలో వర్గ వర్ణ రహితంగా అందరూ కలిసి జరుపుకునే వనసమారాధన వల్ల వ్యక్తులు, కుటుంబాల మధ్య సమైక్యత ఏర్పడుతుందన్నది ముఖ్య ఉద్దేశ్యం.

**తోటల్లో నిర్వహణ..**

పూర్వకాలంలో ఊరికి దగ్గరగా ఉండే తోటల్లో వనభోజనాలను ఏర్పాటు చేసేవారు.అందులో పాల్గొనే వారందరికీ అక్కడే భోజనాలు తయారు చేసేవారు.ఆ విధంగా భోజనాలను వీలైనంతవరకు ఉసిరి,మామిడి చెట్ల దగ్గరగా తయారు చేసేవారు.దీంతో అక్కడ ఉండే మొక్కల నుంచి వచ్చే గాలి ద్వారా ఎన్నో ఔషధ గుణాలు అక్కడ వండే ఆహార పదార్థాల్లో చేరేవి.

**ఔషధ గుణాలు..**

గతంలో వనభోజనాల సందర్భంగా అక్కడ దొరికే మొక్క ఆకుతో పప్పును తయారు చేసేవారు.దీన్నే కొండపి ండి ఆకు అని కూడా పిలుస్తారు.ఈ కొండపి ండి ఆకులో మూత్రపిండాల్లో రాళ్లను కరిగించే గొప్ప గుణం ఉంది.అదేవిధంగా మారేడు చెట్టు ఆకు, కాయలు జీర్ణక్రియను ఉత్తేజపరిచే గుణాలను కలిగి ఉంటాయి.ఇక వేప చెట్టు గాలి శ్వాసకోశానికి ఎంతో మేలు చేస్తే ఉసిరిక పప్పు లేదా పచ్చడి శ్వాసకోశనాళ వ్యాధుల నివారణకు ఎంతగానో ఉపయోగపడతాయి.అదేవిధంగా అక్కడ భోజనం పూర్తికాగానే ఆ తోటల్లో రేగి పండును కోసుకొని తినేవారు.దీనివల్ల అరుగుదల శక్తి పెరుగుతుందని ఆయుర్వేద శాస్త్రం చెబుతుంది.ఈ విధంగా మనిషి ఆరోగ్యానికి మేలు కలిగించే విధంగా ఈ వనభోజనాలను ఏర్పాటు చేయడం జరిగింది.

**పర్యాటక ప్రాంతాల్లో నిర్వహణ..**

ప్రస్తుత ఆధునిక యుగంలో పెరిగిపోతున్న పట్టణీకరణ ప్రభావంతో ఈ వనభోజనాలు కొన్ని చోట్ల తోటల్లో జరుగుతున్నప్పటికీ ప్రస్తుతం ఎక్కువగా పట్టణాల్లో కళ్యాణ మండపాల్లో దగ్గరలోని ఉన్న పిక్నిక్ స్పాట్‌లో జరుగుతున్నాయి.ఇక ప్రస్తుత కాలంలో కార్తీకమాసం వచ్చిందంటే చాలు వివిధ కులాలకు చెందిన సంఘాలు తమ కులస్తులకు వనభోజనాలు ఏర్పాటు చేస్తున్నాయి.ఒకే ఇంటిపేరు కలిగిన పలు కులుంబాలు సైతం ఒకే చోట చేరి వనభోజనాలు నిర్వహిస్తున్నారు.అంతేకాకుండా లయన్స్ క్లబ్, వాసవి క్లబ్ వంటి స్వచ్ఛంద సేవా సంస్థలు సైతం తమ సభ్యుల కుటుంబాలతో వనభోజన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం అందులో అందరూ ఎంతో ఖుషారుగా పాల్గొని ఆటపాటలతో ఆనందోల్లాసాలతో గడపడం పరిపాటైంది.దీని వలన వారి మధ్య సత్సంబంధాలు పెరగడం, పరిచయాలు విస్తృతం కావడం వంటి ప్రయోజనాలు చేకూరుతున్నాయి.

**ఉసిరి తులసి మొక్కలకు పూజలు..**

వనభోజనాల సందర్భ ంగా కొన్ని ఆధ్యాత్మిక పరమైన కార్యక్రమాలను నిర్దేశించడం జరిగింది.వనభోజనం ఉసిరిచెట్టు ఉన్న చోట చేయాలని పెద్దలు నిర్దేశించారు. ఉసిరి చెట్టును విష్ణుమూర్తికి ప్రతిరూపంగా పురాణాల్లో పేర్కొనడం జరిగింది. అందువల్ల శివాయ విష్ణురూపాయ అని పేర్కొన్న విధంగా శివునికి ఎంతో ప్రీతికరమైన ఈ కార్తీ మాసంలో ఉసిరి చెట్టు దగ్గర లక్ష్మీదేవి ప్రతిరూపమైన తులసి మొక్కను ఉంచి పూజించడం వలన సకల పాపాలు తొలగిపోయి లక్ష్మీనారాయణుల ఆశీస్సులతో సకల శుభాలు కలుగుతాయని ప్రతీతి. అందుకే అనేక మంది ఉసిరి చెట్టు లేకపోతే ఉసిరి కొమ్మను తీసుకొచ్చి ఒక చోట గుచ్చి దాని పూజ చేసి అనంతరం అక్కడ వన భోజనం చేస్తారు.

**ఏటా భారీగా నిర్వాహణ....**

ప్రతి సంవత్సరం కార్తీకమాసం సందర్భంగా భారీ సంఖ్యలో వనభోజనాలు కార్యక్రమాలు జరుగుతున్నాయి. చాలా మంది ఆధ్యాత్మిక ప్రాంతాల్లో ఈ వనభోజనాలు నిర్వహిస్తున్నారు. కొంత మంది డివిజన్ పరిధిలోని ప్రముఖ దేవస్థాన ప్రాంగణాల్లోనూ వీటిని నిర్వహిస్తుండగా ఇవేమీ కుదరని వారు స్థానికంగా ఏదో కళ్యాణ మండపం వేదికగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకుంటున్నారు.

**ప్రత్యేక తిథి....**

గతంలో దీనికి ప్రత్యేకంగా ఒక తిథి ఉండేది. కార్తీక శుద్ధ ఏకాదశి రోజున ఉపవాసం ఉండి మరుసటి రోజైన ద్వాదశి నాడు వనభోజనం చేసేవారు. అయితే మారిన ప్రస్తుత జీవన పరిస్థితిల్లో అలా కుదరకపోవడంతో చిన్నా పెద్దా అందరికి అనువుగా ఉండే విధంగా కార్తీకమాసంలో ఆదివారాల్లో ఎక్కువగా ఈ వనభోజనాలు ఏర్పాటవుతున్నాయి. కుల వ్యాపార సంఘాలు స్వచ్ఛంద సంస్థలు ఒకే ఇంటి పేరు కలిగిన వారు, మరికొన్ని చోట్ల ఒక పాఠశాల, కళాశాలలకు చెందిన పూర్వ విద్యార్థుల కుటుంబాలు ఈ వనభోజనాల పేరిట ఒకచోట చేరి ఒకరి గురించి ఒకరు తెలుసుకుంటూ ఆనందాన్ని పంచుకోవడం జరుగుతోంది.

**ఈ ఏడాది నిర్వహణకు సమయాత్తం....**

వివిధ చోట్ల పరిసర ప్రాంతాల్లో వనభోజనాల నిర్వహణకు సమాయత్తమవుతున్నారు. అందుకోసం అనేక మంది ప్రణాళికలు రూపొందిస్తున్నారు. దీంతో అటు ఆధ్యాత్మికపరమైన వనభోజనంతో పాటు ప్రకృతి రమణీయతను ఆస్వాదించే అవకాశం కూడా కలుగుతుందని వారి అభిప్రాయం.

# సాగువైపు సాఫ్ట్‌వేర్లు



(మొదటి పేజీ తరువాయి..)

దీంతో రైతులు ఈ పంట సాగుచేయడానికి ఆసక్తి చూపుతున్నారని, ఈ పంటసాగుచేస్తే ఎక్కువ లాభాలు రావడానికి అవకాశం ఉందన్నారు. తైవాన్‌దేశంలో పండేఈ పంటకు మనదేశ నేలలు అనుకూలంగా ఉన్నాయని శాస్త్రవేత్తలు నిర్ధారించారని తెలిపారు. విత్తిన ఏడాదిన్నర లోపు పంట చేతికి వస్తుందని, మొదటిసంవత్సరం నుంచే మంచి లాభాలు రావడం మొదలవుతుందని, ఎకరాకు ఎనిమిది టన్నుల డ్రాగన్‌ఫ్రూట్ దిగుబడి వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ పంట సాగులో ఎరువులుగా పశువుల పేడ వాడటం వల్ల మరింత ఎక్కువ దిగుబడి ఆశించవచ్చునని, ఒక్కసారి విత్తితే దాదాపు 30ఏండ్ల వరకు పంట దిగుబడి వస్తుందన్నారు.ఈ పంట సాగుచేయడానికి తొలుత ఒక్కసారి రూ.5లక్షల వరకు ఖర్చుచేస్తే 30సంవత్సరాల వరకు ఏటా పంట తీసుకోవచ్చునన్నారు. జంతువులు ఏవీ కూడా ఈ పండ్లను తినవని, చీడపీడల బెడద కూడా చాలా తక్కువ. రైతులకు అన్నివిధాల లాభం చేకూర్చే పంట. పండు చాలా రుచిగా ఉంటుందని, ఈ పండుకు మార్కెట్‌లో కిలోకు రూ.200వరకు ధర పలుకుతుందని, హోల్‌సేల్‌గా మార్కెట్ రూ.160ఒకసారి పెట్టుబడి పెడితే ఏటా లాభాలే తప్ప నష్టాలు ఉండవన్నారు. సాగుపద్ధతులు ఈ పంట సాగుచేయడానికి ముందు భూమిని చదునుచేసుకోవాలని. భూసారపరీక్షలు చేయించాలని, నేలలో ఉదజని 7శాతం ఉంటే సరిపోతుందని వ్యవసాయాధికారులు పేర్కొంటున్నట్లు తెలిపారు. మూడుసార్లు భూమిని దున్నాలని, తరువాత పదిఫీట్ల దూరంలో సాలు తోలాలి. అడ్డం నాలుగుఫీట్ల దూరంలో ఏడుఫీట్ల ఎత్తు ఉన్న సిమెంట్ స్తంభాలను నాటుకోవాలన్నారు. సిమెంట్‌స్తంభంపై రౌండ్‌గా ఉండే ఒక సిమెంట్ బిల్లను అమర్చాలన్నారు. ఎకరానికి 500సిమెంట్‌స్తంభాలను ఏర్పాటు చేసుకోవాలని, మొక్కలను నాటేముందు పాదు దగ్గర పశువుల పేడ వేయాలన్నారు. మొక్కలు కిందపడిపోకుండా టైరుతో సిమెంట్ కట్టాలన్నారు. మొక్కలను నాటడానికి రెండు నుంచి మూడు ఫీట్ల లోతులో పాదుచేసుకోవాలని, ఒక్కోస్తంభానికి నాలుగు మొక్కలు నాటుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. డ్రిప్ విధానం ద్వారా నీళ్లను అందించవచ్చని, మంచి లాభాలు రైతులకు మేలుచేసే పంట, సాగులో పెద్దగా పని ఉండదని, నీటి అవసరం చాలా తక్కువే ఉంటుందని, సే ంద్రీయ పద్ధతిలో పంట పండించవచ్చుననారు. సులభ పద్ధతిలో సాగు చేసుకోవచ్చునని, రైతులకుమంచి లాభాలు వస్తాయని, పంట వేసినప్పుడు మాత్రమే ఎకరాకు ఐదులక్షలు ఖర్చు అవుతుందని, ఆ తరువాత ఖర్చు ఉండదని, సీడ్ ఎంచుకునేటప్పుడు చాలా జాగ్రత్తగా మంచి సీడ్ ఎంచుకోవాలన్నారు. పంట వేయాలనుకునే రైతులు ప్రదీప్‌కు సంబంధించిన 9985104478ను సంప్రదించాలన్నారు.

# కాటాపురం హాస్టల్ నిర్వహణ భేష్

**విద్యార్థుల బాగోగులు బాగున్నాయి**

**విద్యాబోధన పరిసరాల పరిశుభ్రత బాగుంది**

**హాస్టల్ ఆవరణలో సోలార్‌లైట్ల వెలుతురు**

**కూరగాయల తోట ఎంతో అవసరం**

**తాడ్వాయి, ప్రభాతవార్త :**

తాడ్వాయి మండలంలో కాటాపురం హాస్టల్ నిర్వహణ ఎంతో బాగుందని, పరిసరాల పరిశుభ్రత చక్కగా ఉందని అన్నారు. ఏటూరునాగారం ఐటిడిఏ పీవో అంకిత్ మంగళవారం హాస్టల్‌ను సందర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ .. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ ఆవరణలో విద్యార్థులు పలు విషయాలను పీవోకు చెప్పారు. విద్యార్థుల బాగోగులు బాగున్నాయని విద్యాబోధన చక్కగా ఉందని, పరిసరాల పరిశుభ్రత బాగుందని తెలిపారు. హాస్టల్ నిర్వహణ కూడా ఎంతో బాగుందని, హాస్టల్ ఆవరణలో పచ్చనిచెట్లు, పరిశుభ్రమైన గాలి, త్రాగునీరు వాడకం బాగుందని అన్నారు. హాస్టల్ ఆవరణలో సోలార్ లైట్ల వెలుతూరు ఎంతో దోహదపడుతుందని అన్నారు. హాస్టల్ ఆవరణలో చెట్లు ఉండడం మూలంగా విషకీటకాలు రాకుండా సోలార్‌లైట్ల వెలుతూరు చాలా చక్కగా ఉందన్నారు. సోలార్ లైట్ల వెలుతూరులో సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 8.30 వరకు రాయడం, చదవడం చేస్తున్నామని అన్నారు. అంతేకాకుండా హాస్టల్ విద్యార్థులకు కావాల్సిన కూరగాయలను ఆవరణలో పెంచడం మూలంగా బయటకు ఖర్చు కాకుండా కూరగాయల తోట ఎంతో దోహదపడుందని అన్నారు. అంతేకాకుండా ప్రతి రోజు ఉదయం ప్రార్థన సమయం సాయంత్రం 5.30 గంటలను భోజన సమయానికి ముందు ప్రార్థన చేయడం క్రమశిక్షణగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్, హాస్టల్ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# తాడ్వాయిలో ఘోర రోడ్డు ప్రమాదం

**తాడ్వాయి, ప్రభాతవార్త :**

హైవే రోడ్డు ఇసుక లారీలతో ఎల్లప్పుడూ రద్దీగా ఉంటుంది. ప్రయాణికులు రోడ్డు దాటాలంటేనే భయంతో బిక్కుబిక్కుమంటున్నారు. అరచేతుల్లో ప్రాణాలు పెట్టుకుని వెళ్ళాల్సిన వస్తుంది. ఈ క్రమంలో తాడ్వాయి మండల కేంద్రంలోని ప్రధాన రోడ్డుపై సోమవారం రాత్రి 7:30 గంటలకు ఘోరమైన రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రయాణికులు, గ్రామస్తులు తెలిపిన వివరాలు మేరకు మోటర్ బైక్‌పై ఇద్దరు యువకులు తాడ్వాయి నుంచి పసరాకు వెళ్తున్నారు. మోటర్ బైక్ అతి వేగంగా వెళ్ల తాడ్వాయిలోని చర్చి వద్దకు రాగానే ఎదురుగా వచ్చే ఇసుక లారీని ఢీ కొట్టింది. బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరు యువకుల్లో ఎరుపు రంగు టీ షర్టు ధరించిన యువకుడి తలకు బలమైన గాయాలు తగిలాయి. కుడికాలు రెండు చోట్ల విరిగి అక్కడికక్కడే మృతి చెందాడు. వెనుక కూర్చుని ఉన్న మరొక యువకుడు నల్ల ప్యాంటు తెల్ల చొక్కా వేసుకున్న యువకుడికి తీవ్ర గాయాలు తగిలాయి. ఈ సంఘటన జరగడంతో గ్రామస్తులు అక్కడికి చేరుకున్నారు. ఇసుక లారీను అక్కడే నిలిపివేయించారు. క్షతగాత్రుడిని అంబులెన్స్‌లో వరంగల్‌కి తరలించారు. ఈ విషయం తెలియగానే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. రోడ్డు ప్రమాదం చోటు చేసుకోవడానికి గల కారణాలను గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. పసరాకు చెందిన యువకుడు పాషా కొండపర్తి వచ్చి అక్కడి నుంచి బైక్ తో తాడ్వాయి చేరుకున్నాడు. ఉదయం నుంచి రాత్రి వరకు మద్యం సేవించి ఉన్నాడు. రాత్రి కాగానే పసరాకు వెళ్ళేందుకు మరొక యువకుడితో బయలుదేరాడు. చర్చి వద్దకు రాగానే మోటార్ బైక్ అదుపు తప్పి ఇసుక లారీని ఢీ కొట్టింది. దీంతో పాషా అనే యువకుడు మృత్యువాత పడ్డారని తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఇసుక లారీలు రోడ్డుపై నిలిచి పోవడంతో తాడ్వాయిలో ట్రాఫిక్ జామ్ అయ్యింది. బస్సుల రాకపోకలకు గంట పాటు అంతరాయం ఏర్పడింది. అనంతరం పోలీసులు చొరవ తీసుకుని ఇసుక లారీలను పంపించారు.



# కార్మికుల బీమా సోమ్ము దొంగల ముఠా అరెస్ట్

## వరంగల్ పోలీస్ కమీషనర్ డా.తరుణ్ జోషి

*వరంగల్ క్రైమ్ నవంబర్ 1(ప్రభాతవార్త):*





నకిలీ ఛాలన్లతో తెలంగాణ భవన ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ మండలి పథాకాల్లోని కార్మికుల బీమా సొమ్మును స్వాహ చేసేందుకు పథకం వేసిన ఏడుగురు ముఠా సభ్యులను టాస్క్ ఫోర్స్ వర్ధన్నపేట, శాయంపేట, రాయపర్తి, ఆత్మకూరు పోలీస్ సంయుక్తంగా అరెస్ట్ చేశారు. ఈ ముఠా నుండి డెట్ క్లయిం, మానిటర్, కలర్ ఫ్రింటర్, ఒక సెల్ఫోన్, పదివేల రూపాయాల నగదును స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ చేసిన వారిలో హన్మకొండ జిల్లా కు చెందిన భూమిహర్ భాస్కర్ 36, బొచ్చు బిక్షపతి 32, మాలోత్ నెహ్రు 40, అర్షం కుమారస్వామి అలియాస్ పెద్దబాబు 48, వరంగల్‌కు చేందిన మాలోతు వీరస్వామి 32, మాలోతు రవి 43, మాలోతు శ్రీను లు ఉన్నారు. ఈ ఆరెస్ట్ కు సంబంధించి కమీషనర్ వివరాలను వెల్లడిస్తూ తెలంగాణ భవన ఇతర నిర్మాణ కార్మిక విభాగంలో పర్కాల సహయక కార్మిక అధికారణి తన కర్తవ్యాన్ని విస్మరించి ప్రధాన నిందితుడు తన అల్లుడైన భూమిహర్ భాస్కర్‌తో అనధికారికంగా విచారణ జరిపించేది. ఇందుకోసం నిందితుడు మిగతా నిందితులను వర్ధన్నపేట్ట, రాయపర్తి, శాయంపెట, ఆత్మకూర్, ప్రాంతాల్లో ఏజెంట్లుగా నియమించుకున్నాడు. కార్మిక శాఖలో సభ్యత్వం లేని వ్యక్తులు ఏవరైనా ఆయా గ్రామాల్లో ఆకస్మికంగా లేదా ప్రమాదవశాత్తు మరణించిన సమాచారన్ని ఏజెంట్ల నుండి సేకరించేవాడు. మరనించిన వ్యక్తుల కుటుంబ సభ్యులను కార్మిక శాఖనుండి భీమ మొత్తాని ఇప్పిస్తామని వచ్చిన భీమా సోమ్ములో కొద్ధి శాతం డబ్బు తీసుకుంటామని ఏజెంట్లు ద్వారా నమ్మించి మరణించిన వ్యక్తికి సంబంధించిన ఆధార్ ఇతర గుర్తింపు పత్రాలతో తీసుకోవడంతో పాటు బాధితుల ఈ ముఠా ఐదు నుండి పదివేల రూపాయాలు నుండి వసూలు చేసేది. ఇలా సేకరించిన పత్రాలతో ప్రధాన నింధితుడు గతంలో కార్మిక శాఖ గుర్తింపు కార్డు దరఖాస్తు కోసం కార్మికులు మీసేవలో చెల్లించిన రుసుము సంబంధించిన రశీదులను సేకరించి ఆ రశీదులోని తేది స్ధానంలో పాత తేదీలతో మీ సేవలో రుసుము చెల్లించినట్లుగా మీ సేవ కేంద్రంలో రశీదు తరహాలో నకిలి రశీదు రూపోందించి మరణించిన వ్యక్తి ప్రస్తుతం జీవించి వున్నట్లుగా కార్మిక శాఖలో దరఖాస్తు చేసుకోని కార్మిక కార్డును పొందేవారు. జారీ అయిన గుర్తింపు కార్డుల అధారంతో మరణించిన కార్మికుల బీమా సొమ్ముకోసం ఈ ముఠా కార్మిక శాఖలో 29 దరాఖాస్తులను అంద జేసినట్లుగా సమాచారం అందు కున్న టాస్క్ ఫోర్ ్స పోలీ సులు స్ధానిక పోలీసుల సాయంతో నిందితులను అదుపులోకి తీసుకోని సానిక పోలీస్ స్టేషన్ల పరిధిలో కేసులు నమోదు చేసి నిందితులను విచారిస్తున్నారు. ఇలాంటి వారి గురించి సమాచారం వరంగల్ కమీషనరేట్ వాట్సప్ నంబర్ 9491089257 కు సమాచారం అందించిలని ప్రజలకు సూచిం చారు. ఈ ముఠా సభ్యులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన టాస్క్ ఫోర్స్ అదనపు డిసిపి వైభవ్ గైక్వాడ్, ఏసిపి జితేందర్ రెడ్డి, ఇన్స్‌స్పెక్టర్ నరేష్ కుమార్, ఎస్.ఐ లవణ్ కుమార్, వర్ధన్నపెట, శాయంపేట, రాయపర్తి, ఆత్మకూరు, ఎస్.ఐలు రామారావు, రాజు, సుమన్, వీరభద్రయ్య, టాస్క్ ఫోర్స్ హెడ్ కానిస్టేబుళ్ళు శ్యాంసేందర్, అశోక్, స్వర్ణలత, కానిస్టేబుల్లు నాగరాజు, సృజన్, సురేష్, నవీన్, శ్యాం, శ్రీనులను కమిషనర్ అభినందించారు.

# రోడ్డు ప్రమాదంలో యువతికి గాయాలు

*గూడూరు, నవంబర్ 1, ప్రభాతవార్త*



ద్విచక్రవాహనం అదుపుతప్పి పడిపోయిన ప్రమాదంలో వివాహిత గాయ పడిన సంఘటన మండలం లోని అయోధ్యాపురం గ్రామ సమీ పంలో మంగళవారం రాత్రి జరి గింది. వివరాలిలా ఉన్నాయి. మండలం లోని గాజులగట్టు శివారు పాటిమీదిగూడెంకు చెందిన పెనక మౌనిక ఆత్మహత్యాయతా ్ననికి పాల్పడిన క్రమంలో ఆమెను ద్విచక్ర వాహనంపై గూడూరులోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా వ రా ం్గ వ ం ద.్ య ం లో ని అయోధ్యాపురం గ్రామం వద్ద ద్విచక్రవాహనం అదుపుతప్పి పడిపోయింది. ఈ సంఘటనలో మౌనిక తలకు బలమైన గాయాలు కావడంతో గూడూరు సిహెచ్‌సికి తరలించి అక్కడ ప్రాథమిక చికిత్స అందిస్తుండగానే ఫిట్ ్స రావడంతో వెంటనే మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు గ్రామస్తులు తెలిపారు. ఆ తర్వాత అదే రాత్రి అక్కడి నుండి మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజిఎం ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. కాగా జరిగిన సంఘటనపై పోలీసులకు సమాచారం అందజేసినట్లు గ్రామస్తులు తెలిపారు.

# అసంక్రమిత వ్యాదుల నివారణ మందుల కిట్లు పంపిణీ

*హసన్‌పర్తి 1నవంబర్ ప్రభాతవార్త:*



ఉన్నతమైన జీవనం ఆరోగ్యకరమైన అలవాట్లు పాటించాలని స్థానిక డివిజన్ కార్పోరేటర్ గురుమూర్తి శివకుమార్ అన్నారు. మంగళవారం హసన్‌పర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ఆరోగ్య తెలంగాణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అసంక్రమిత వ్యాదుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోందని అదుపులో ఉంచేందుకు ప్రభుత్వం ఎం.సీ.ఓ కార్యాక్రమాల ద్వారా వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో వ్యాదులకు గురైన వారికి ఈ కిట్లు పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి వాణిశ్రీ తదితరులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# సీకేఎం కాలేజీలో ఆర్మీవింగ్‌లో ఎన్‌సీసీ అభ్యర్థుల ఎంపిక

*ప్రభాతవార్త, పోచమ్మమైదాన్*

విద్యార్థులు ఎన్‌సీసీలో చేరి శిక్షణ పొందడం వల్ల వారికి ఉద్యోగ అవకాశాలతో పాటు క్రమశిక్షణ అలవరుస్తుందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శశిధర్ రావు అన్నారు. మంగళవారం కళాశాలలోని ఆర్మీ వింగ్‌లో విద్యార్థులు చేరుటకు నిర్వహించిన బాలురు, బాలికల ఎంపిక కార్యక్రమంలో 10వ బెటాలియన్ ఎన్‌సీసీ వరంగల్ కమాండింగ్ అధికారి మాట్లాడుతూ విద్యార్థులు ఎన్‌సీసీలో చేరడం వల్ల వారిలో క్రమశిక్షణ జాతీయతా భావం పెంపొంది దేశ అభివృద్ధికి తోడ్పడతారని చెప్పడం జరిగింది. ఎన్‌సీసీలో శిక్షణ పొందడం ద్వారా బి సర్టిఫికేట్, సీ సర్టిఫికేట్ పొందడం ద్వారా ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ధర్మారెడ్డి, అనిల్ కుమార్, మోహన్ జీకే కుమార్, కెప్టెన్ డాక్టర్ పి. సతీష్‌కుమార్, జేసీ ఓ సందీప్ జాదవ్, హవల్దార్ యోగేష్, హవల్దార్ భరత్, సీనియర్ క్యాడెట్లు పవన్, అంజలి, కార్తీక్, బి సర్టిఫికేట్ ఎన్‌సీసీ విద్యార్థులు పాల్గొన్నారు.




# నేరాలు-దారుణాలు

## ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

*రాయపర్తి, నవంబర్ 1, ప్రభాతవార్త*




ఆన్‌లైన్ మోసాలపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ బండారి రాజు తెలిపారు. మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో ఆన్‌లైన్ మోసాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆన్‌లైన్ మోసాలకు పాల్పడుతున్న సైబర్ నేరాగాళ్ల ఉచ్చులో ఎవ్వరు పడోద్దని అన్నారు. సామాజిక మధ్యమాల్లో రోజు రోజుకు నేరాల సంఖ్య పెరుగుతుందని అన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు తమకు ఫోన్ చేసి తమ వ్యక్తి గత బ్యాంక్ వివరాలను అడిగితే ఎవ్వరికి తెలుపరాదన్నారు. ఎవరైనా సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి మోసపోయినట్లయితే వెంటనే 1930కి ఫోన్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ తుల సంపత్ పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను తక్షణమే ప్రారంభించాలి

### బిజేపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యాక్షులు మారపల్లి రాంచెంద్రారెడ్డి

*హసన్‌పర్తి నబంబర్ 01 ప్రభాతవార్త*



వర్షాకాలం వరి కోతలు జరిపి అమ్ముటకు సిద్ధంగా ఉన్న జిల్లాలో తక్షణమే ధాన్యం కో న ు గో ల ు కే ం ద్రా ల న ు ప్రా ర ం భి ం చా ల ని బిజేపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యాక్షులు మ ా ర ప ల్లి రా ం చె ం ద్రా రె డ్డి అన్నారు. ఈ సంధర్బంగా జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతుకు వినతి పత్రం అందజేశారు. జిల్లాలో పలు గ్రామాల్లో రైతులు పండించిన ధాన్యాన్ని ఐకెపి కేంద్రాల వద్ద ఎండబోసి అమ్ముటకు సిద్ధంగా ఉన్నారు. గత మూడు సంవత్సరాలుగా విక్రయించిన ధాన్యాన్ని కాంట్రాక్టర్లు రవాణా చేయడం లేదని, మండలంలోని ధాన్య వర్షానికి దెబ్బతింటదని రైతులే స్వంతంగా ట్రాక్టర్ కిరాయిలు చెల్లించుకుని రైస్ విల్లులకు తరలించారు. విక్రయించిన ధాన్యాన్ని నమోదు చేసుకుని రవాణా ట్రక్ సీట్లు సొసైటీవారు ఏజెన్సీల వారు తీసుకుని రైతులకు రావాల్సిన రవాణా డబ్బులు చెల్లించలేదు. ఐకెపి కేంద్రలలో ధాన్యం విక్రయించిన రైతులకు గత మూడు సంవత్సరాలుగా బకాయి ఉన్న రవాణాచార్జీలను ఇప్పించాలని విజ్ఞాప్తి చేశారు. రవిణా కంట్రాక్టర్ లారీల ద్వారానే కేటాయించిన రైస్ వీళ్లకు నిల్వవ ఉంచే గోదాములకు తరలించేవారు. ప్రస్తుతం చాలా సెంటర్లలో ఏ అధికారి కూడా ఏమీ పట్టించుకోవడం లేదని 5 ఐకెపి కేంద్రాలలో రైతులకు కనీస సౌకర్యాలు కూడా కల్పించడం లేదని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వర్షాలు పలు రకాల విపత్తులు వచ్చినప్పుడు రైతులకు అందాంచేందుకు తాడిపత్రిలు లేవు కనీస సౌకర్యాలు యుద్ధ ప్రాతిపదికను ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ జిల్లా సివిల్ సప్లై అధికారులు స్వయంగా పర్యవేక్షించి జిల్లాలోని రైతులను ఆదుకోవాలని కోరారు.

# పరకాల వార్త

## ఆధార్ నవీకరణ తప్పనిసరి

**-ఎంపిడివో ఇంద్రసేనారెడ్డి**

పరకాల, నవంబర్ 1, ప్రభాతవార్త



2010వ సంవత్సరం నుండి 16వ సంవత్సరం మధ్యలో ఆధార్ పొందిన వారందరు విధిగా తమ పేరు చిరునామాలకు సంబందించిన రుజువు పత్రాలతో అప్డేట్ చేసుకోవాలని పరకాల ఎంపిడివో ఇంద్రసేనారెడ్డి తెలిపారు. భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ యూఐడిఏఐ ఆదేశాంచిందని రేషన్ తీసుకునేందుకు ఓటు వేసేందుకు బ్యాంకులో అకౌంట్ తెరవడానికి బర్త్ సర్టిఫికెట్ డెత్ సర్టిఫికెట్ ఇలా ఏ పనికైనా కావాల్సిందిల్లా ఆధార్ ఒక్కటేనని అన్నారు. దేశంలోని ప్రతి పౌరుడుఇకి ఆధార్ ఒక గుర్తింపుగా ఆ తరుణంలో ప్రభుత్వ ప్రైవేటు బ్యాంకింగ్ తదితర కార్యాకాలాపాలకు ఎటువంటి ఆటంకం కలగకుండా ఉండేందుకు ఆధార్ వినియోగదారులందరు ఎంపిడివో కార్యాలయంలో ఉన్న ఆధార్ కార్యాలయంలో ఆప్డేట్ చేసుకోవాల్సిందిగా ఎంపిడివో ఇంద్రసేనారెడ్డి కోరారు.

## హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

మహాముత్తారం, అక్టోబర్ 31, ప్రభాతవార్త

పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని రెవెన్యూ అధికారులు తెలిపారు. సోమవారం మహాముత్తారం మండలంలోని పాత రేగులగూడెంలో సివిల్స్ రైట్స్ డేను అధికారులు నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామ ప్రజలకు సాంఘీక దురాచారాలు, అసమానతలు, గ్రామంలో గల డ్రైనేజీలు ఇతరత్రా అంశాలపై గ్రామ ప్రజలకు సమావేశంలో వివరించారు. అదేవిధంగా కులం పేరుతో దూషించ వద్దని, అలాంటి చర్యలకు పాల్పడితే కేసులు నమోదు అవుతాయన్నారు. కుల, మత బేధాలు లేకుండా ప్రజలంతా సమానమేనని, తాతమ్య బేధాలు చూడడం నేరమన్నారు. ఈసమావేశంలో ఎస్ఐ జంగిలి రమేష్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సుంకరి శ్రీనివాస్, సర్పంచ్ బూషి దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలి

రాయపర్తి, నవంబర్ 1, ప్రభాతవార్త



ప్రభుత్వ నిబంధనలకనుగుణంగా విద్యార్థులకు రుచికరమైన భోజనాన్ని అందించాలని జిల్లా డీసీఈబీ సెక్రటరి, నోడల్ ఆఫీసర్ గారే కృష్ణమూర్తి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, కొడూరు కాంప్లెక్స్‌లోని ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో విద్యాశాఖ ఉన్నతాధికారుల ఆదేశాలకు అనుగుణంగా ఈ నెల 1వ తేది నుండి 7వ తేది వరకు సమ్మేటీవ్ వన్ పరీక్షలు ఒకటి నుండి పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించనున్నారని అన్నారు. విద్యార్థులు పరీక్షలు భయం లేకుండా ఉండాలన్నారు. విద్యార్థుల ప్రతిభను పెంచే విధంగా మంచి ఫలితాలను సాధించుటకు ఈ పరీక్షలు ఉపయోగపడుతాయని పేర్కొన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ప్రధానోపాధ్యాయులు ఉమాదేవి, పద్మావతి, సత్యం, చంద్రయ్య, ఏవీఆర్ చార్యులు, సిఆర్పి సిబ్బంది, ఎల్లగౌడ్, రమేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్‌పై పూర్తి అవగాహన ఉండాలి

**సీఐ పుల్యాల కిషన్**

పరకాల, నవంబర్ 1, ప్రభాతవార్త



సైబర్ క్రైమ్‌పై ప్రతి ఒక్కరికి పూర్తి అవగాహన కలిగి ఉండాలని పరకాల సీఐ పుల్యాల కిషన్ అన్నారు. మండలంలోని మల్లక్కపేటలోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో సైబర్ నేరాల భద్రతలపై విద్యార్థులకు మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ కిషన్ మాట్లాడుతూ రెండు ఎలక్ట్రానిక్ పరికరాల మధ్య ఇంటర్నెట్ సహకారంతో జరిగే నేరాలను సైబర్ క్రైమ్ అంటారని అన్నారు. బ్యాకు ఖాతా కలిగిన వారిక ఫోన్ ద్వారా ఓటిపి తెలుసుకొని ఆర్థిక నేరాలకు పాల్పడుతున్నారి. కాబట్టి ఓటిపిని ఏ ఒక్కరికి తెలియనివ్వరాదని అన్నారు. సైబర్ నేరాల గురించి మన కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలని కోరారు. కొందరు ప్రొఫైల్ ఫోటో పెట్టే సహకారం కావాలని మెసేజ్‌లు పెట్టి మోసగిస్తున్నారని అన్నారు. ఇంట్లోనే కూర్చుని ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ట్రాప్‌లో దించి అనేక రకాలుగా మోసగిస్తున్నారని చెప్పారు. బ్యాంకు అధికారులు ఖాతాదారులకు ఫోన్ చేయరని, ఎవరో బ్యాంకు ఖాతా రద్దు చేస్తున్నామని చెప్పడంతో నమ్మి మోసపోవద్దని అన్నారు. అలాగే టీవీ షోల పేర్లు చెప్పి బహుమతులు గెలుచుకున్నారని ఆశ చూపి ఇల్లు గుల్ల చేస్తున్నారని అన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం డబ్బులు సైతం ఓటీపీ పేరుతో సైబర్ మోసాలకు పాల్పడి కాజేస్తున్నారని అన్నారు. కాబట్టి ఇటువంటి నేరాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఎవరైనా మోసపోతే వెంటనే 1930కు ఫోన్ చేసి పూర్తి సమాచారం ఇస్తే సంబంధిత అకౌంట్ ఫీజింగ్ చేసి రక్షణ కల్పించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు ప్రశాంత్‌బాబు, హరికృష్ణ, శివకృష్ణ, సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించండి

**జర్నలిస్టు బందు పథకం అమలు చేయాలి**

**అర్హులైన జర్నలిస్టులకు డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లు, ఇంటి స్థలు మంజూరు చేయాలి**

**టియూడబ్ల్యూజే(ఐజేయు) ఆధ్వర్యంలో పరకాల ఆర్డీవో కార్యాలయంలో మెమోరాండం**

పరకాల, నవంబర్ 1, ప్రభాతవార్త



జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని, ప్రతి జర్నలిస్టులకు జర్నలిస్టు బందు పథకం అమలు చేయాలని, అర్హులైన జర్నలిస్టులకు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం టియూడబ్ల్యూజే(ఐజేయు) పరకాల డివిజన్ ఆధ్వర్యంలో పరకాల ఆర్డీవో కార్యాలయంలో ఏవో హరికృష్ణకు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా టియూడబ్ల్యూజే(ఐజేయు) నేతలు మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా జర్నలిస్టులు పని చేస్తున్నారని తెలిపారు. జర్నలిస్టులు విధి నిర్వాహణలో ఎన్నో అటుపోటులను ఎదుర్కొంటూ ఎలాంటి జీత భత్యాలు లేకుండా పనిచేస్తున్నారని చెప్పారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని ఐజేయు నేతలు డిమాండ్ చేశారు. జర్నలిస్టుల కుటుంబాలకు హెల్త్‌కార్డులు అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో పనిచేసేలా చర్యలు చేపట్టాలని, ప్రతి జర్నలిస్టులకు జీవిత భీమా అమలు చేస్తూ విధి నిర్వాహణలో మరణించిన జర్నలిస్ట్ కుటుంబానికి రూ.10లక్షల ఎక్స్‌గ్రేసియా చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల, శాయంపేట, నడికూడ, ఆత్మకూరు, దామెర మండలాల టియూడబ్ల్యూజే(ఐజెయు) నాయకులు పాల్గొన్నారు.

## కుంకుమేశ్వరునికి కార్తీక మాస పూజలు

పరకాల, నవంబర్ 1, ప్రభాతవార్త

పరకాల పట్టణంలోని కొలువై ఉన్న భవానీ సమేత కుంకుమేశ్వరస్వామి వారి ఆలయంలో మంగళవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివునికి అత్యంత ప్రీతికరమైన కార్తీక మాసంలో భక్తులు, స్థానిక ప్రజలు ఉపవాసాలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం నవగ్రహ శనిపూజలను చేసి కుంకుమేశ్వరస్వామివారికి అభిషేక, అర్చనలు పూజ కార్యక్రమాలను నిర్వహించారు. మొక్కుబడులుగా శివాలయంలో ప్రత్యేక పూజలు, కార్తీక దీపాలను వెలిగించి భక్తులు శివదర్శనం చేసుకున్నారు. స్వామివారి, ఆలయంలో వ్రతాలు, అభిషేక, అర్చన పూజా కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్న వారికి అర్చనలు ఆశీర్వచనం చేసి స్వామి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆలయ ఆవరణంలో మహాఅన్నదాన కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు, అర్చ కులు కోమాల్లపల్లి నాగభూషణశర్మ, సంపత్ కుమార్‌శర్మ, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## ఈటలపై దాడికి నిరసనగా కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

పరకాల, నవంబర్ 1, ప్రభాతవార్త

మునుగోడులో ఈటల రాజేందర్‌పై టిఆర్ఎస్ కార్యకర్తల రాళ్లదాడికి నిరసనగా పరకాల పట్టణంలో బిజెపి నాయకులు కేసిఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మునుగోడులో టిఆర్ఎస్ ఓటమి తప్పదనే భయంతోనే టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఇలాంటి నీచపు చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. బిజెపి కార్యకర్తలపై, నాయకులపై రాళ్లతో దాడి చేసిన టిఆర్ఎస్ కార్యకర్తలను వెంటనే పోలీసులు అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షాన నిరసనలు ఉదృతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొలనుపాక భద్రయ్య, బెజ్జంకి పూర్ణచారి, నాయకులు మామిళ్లపల్లి సారంగపాణి, మాజీ మున్సిపల్ చైర్మన్ మార్త రాజభద్రయ్య, సంఘ పురుషోత్తం, గాజున నిరంజన్, దార్న నారాయణదాసు, పైండ్ల రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



# ఆయుర్వేద కళాశాలను కాపాడండి

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ: వరంగల్ అనంతలక్ష్మి ఆయుర్వేద కళాశాలను కాపాడాలని ప్రజావేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆయుర్వేద కళాశాలను కాపాడాలని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావుకు లేఖ రాసిన సందర్భంగా డాక్టర్ శేషు మాట్లాడుతూ ఆయుర్వేద కళాశాలలో భోదన బేధనేతర సిబ్బంది మెడికల్ కౌన్సిల్ నిబంధనల మేరకు లేకపోవడం వలన 2022-23 సంవత్సరానికి అడ్మీషన్స్ రద్దు చేయడం వలన భవిష్యత్‌లో కళాశాలను ఎత్తివేసే అవకాశం ఉంది కాబట్టి ప్రభుత్వం చొరవ తీసుకొని ఆయుర్వేద కళాశాలను కాపాడాలని అభిప్రాయపడినారు. దేశీయ వైద్య విధానాలైన ఆయుర్వేదం హోమి యోపతి సిద్ధలాంటి వైద్య సేవలను కాపాడే బాధ్యత ప్రభుత్వానిదే గతంలో అడ్మీషన్స్ తక్కువగా ఉన్నాయని వృత్తివిద్య కళాశాలను మూసివేసిన విధంగానే భవిష్యత్‌లో ఆయుర్వేద కళాశాలను కూడా మూసివేసే అవకాశం ఉంది కాబట్టి జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిదులు, అధికారులు చొరవ తీసుకొని ఆయుర్వేద కళాశాలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ప్రైవేటు వైద్య కళాశాలలను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వము ప్రభుత్వ వైద్య కళాశాలను ఎందుకు రక్షించడం లేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ప్రజావేదిక నాయకులు దారబోయిన సతీష్, చిన్నాల యశ్వంత్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# పీడీఎస్‌యు రాష్ట్ర మూడవ మహాసభల గోడపత్రిక ఆవిష్కరణ

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు1, ప్రభాతవార్త: కేయూ పరిపాలన భవనం ముందు పీడీఎస్‌యు ఆధ్వర్యంలో ఈనెల 4,5,6తేదీలలోజరుగు పీడీఎస్‌యు రాష్ట్ర మూడవ మహాసభల గోడపత్రికను ఆవిష్కరించారు. ఈసందర్భంగా పీడీఎస్‌యు రాష్ట్ర కోశాధికారి మొగిలి వెంకటరెడ్డి మాట్లాడుతూ ఎందరో విప్లవ విద్యార్థి అమరుల త్యాగాలతో పురుడుపోసుకున్న పీడీఎస్‌యు విద్యార్థిసంఘ మహాసభలను ఉద్యమాల ఖిల్లా వరంగల్‌గడ్డలో జరుపుకోవడం విప్లవ విద్యార్థి ఉద్యమానికి పునరుత్తేజాన్ని ఇస్తుందన్నారు. జార్జి, జంపాల, కోలశంకర్, శ్రీపాదశ్రీహరి, చేరాలు, రంగవల్లి లాంటి ఎందర అమరవీరుల ఆశయ సాధనకై శాస్త్రీయ విద్యాసాధన కొరకు సమసమాజ స్థాపనకై, నూతన ప్రజా స్వామ్య విప్లవం కోసం గత48 సంవత్సరాల నుంచి పీడీఎస్‌యు పోరాడుతుందని తెలిపారు. ఎందరో విద్యార్థి అమరుల త్యాగాలపై గద్దెనెక్కిన సీఎం కేసీఆర్ విద్యావ్యవస్థను నాశనం చేసి విద్యార్థులకు విడుదల చేయాల్సిన ఫీజు రియంబర్స్ మెంట్ స్కాలర్‌షిప్‌లను విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని, ప్రైవేటు యూనివర్శిటీలను తీసుకవచ్చి ప్రభుత్వ యూనివర్శిటీలను నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని వారు తెలిపారు. కార్యక్రమంలోపీడీఎస్‌యు నగర అధ్యక్ష, కార్యదర్శులు రంజిత్, శివ, కేయూ కార్యదర్శి కామగోని శ్రావణ్, కెయు ఉపాధ్యక్షులు సాగర్, మహేష్, కృష్ణ, నితిన్, రాంచరణ్, క్రాంతి, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.



# అక్టోబర్ మాసంలో సింగరేణి ఆర్జీ 1లో 117శాతం బొగ్గు ఉత్పత్తి

గోదావరిఖని, ప్రభాతవార్త: అక్టోబర్ మాసంలో సింగరేణి ఆర్జీ 1లో 117శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు ఏరియా జీఎం కల్వల నారాయణ వెల్లడించారు. మంగళవారం గోదావరిఖనిలోని సింగరేణి ఆర్జీ 1 జీఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఉత్పత్తి వివరాలను వెల్లడించారు. అక్టోబర్ మాసంలో ఆర్జీ 1కు 3,62,700 టన్నుల లక్ష్యాన్ని నిర్దేశించగా 4,23,704 టన్నులతో 117శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు, లక్ష్యం కంటే అధికంగా 61,004 టన్నల ఉత్పత్తి తీసినట్లు తెలిపారు. వార్షికంగా ఆర్జీ 1కు కేటాయించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యంలో నుంచి ఇప్పటి వరకు 59.5శాతం బొగ్గు ఉత్పత్తి తీసి సింగరేణిలోనే మొదటి స్థానంలో ఉన్నట్లు తెలిపారు. ఆ తరువాత వరుసగా 58.4శాతంతో ఇల్లందు రెండవ స్థానంలో, 57.6శాతంతో మణుగూర్ మూడవ స్థానంలో ఉన్నట్లు తెలిపారు. సింగరేణి వ్యాప్తంగా నిర్దేశించిన 74 మిలియన్ టన్నుల లక్ష్యానికి గాను ఇప్పటి వరకు 46.5శాతం బొగ్గు ఉత్పత్తి చేసినట్లు తెలిపారు. ఇదే స్పూర్తితో ఏరియా ఉద్యోగులు, అధికారులు కొనసాగుతూ సమష్టిగా పని చేసి వార్షిక ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించిన ఆర్జీ 1ను సింగరేణిలోనే మొదటి స్థానంలో నిలపాలని కోరారు. ఓసిపి 5 ఏర్పాటుతో మంథనికి వెళ్లేందుకు గోదావరిఖని గంగానగర్ మీదుగా రహదారిని నిర్మిస్తున్నట్లు, ఈ రహదారి పనులు దరిదాపుగా పూర్తి అయ్యాయని, త్వరలోనే ఈ రహదారిని ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ విలేరుల సమావేశంలో ఎస్‌ఓటూజిఎం రామ్మోహన్, ఎజిఎంలు జగన్మోహన్ రావు, రామకృష్ణ, ఏజంట్లు బి.సైదులు, చిలక శ్రీనివాస్, పిఓ ఓసిపి 5 చంద్రశేఖర్, డిజిఎంలు మదన్ మోహన్, సిహెచ్.లక్ష్మినారాయణ, నవీన్, ఆంజనేయులు, డివైసిఎంఓ డాక్టర్ కిరణ్ రాజ్‌కుమార్, ఎస్టేట్ మేనేజర్ బాలసుబ్రహ్మణ్యం, సీనియర్ పీవో బంగారు సారంగపాణి, ఎస్‌ఓటు వీరారెడ్డి, ఎన్విరాన్‌మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్ తదితరులున్నారు.



# తెరాసా మండల అధ్యక్షుడు కిషన్ రెడ్డి జన్మదిన వేడుకలు

కమాన్‌పూర్, ప్రభాతవార్త: తెరాసా కమాన్‌పూర్ మండల అధ్యక్షుడు పిన్‌రెడ్డి కిషన్ రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీ ఆదివరాహ స్వామి దేవాలయంను కిషన్ రెడ్డి తోటి నాయకులతో కలిసి స్వామివారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. బస్టాండ్ ఆవరణలో తన జన్మదినం సందర్భంగా డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో కిషన్ రెడ్డి జన్మదిన కేకును కట్ చేశారు. కార్యక్రమంలో కమాన్‌పూర్ సర్పంచ్ నీలం సరిత శ్రీనివాస్, సిద్దిపల్లె సర్పంచ్ తాటికొండ శంకర్, మండల కో ఆప్షన్ సభ్యుడు ఇంతియాజ్, తెరాసా మండల ప్రధాన కార్యదర్శి దామెర సంపత్, మండల యూత్ అధ్యక్షుడు అనిల్ గౌడ్, నడిబొడ్డు సంపత్, పెండ్లి నారాయణ, నీలి రాజయ్య, ఏలబోయిన రామ్మూర్తి, జంగంపల్లి లక్ష్మణ్, కాసరవి పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపార






## ఏఐటీయుసి ప్రధాన కార్యదర్శిగా తోట బిక్షపతి

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:



హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా తోట బిక్షపతిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఏఐటీయూసి స్టేట్ ప్రెసిడెంట్ బాలరాజు ప్రకటించారు. ఈ సందర్భంగా తోట బిక్షపతి మాట్లాడుతూ కార్మికులు, హక్కులు గురించి కొట్లాది సమస్యలను పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తున్నాని తెలిపారు. హనుమకొండ జిల్లా ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి జిల్లాలో బాధ్యతలు పెరిగాయని తెలిపారు. తమపై నమ్మకంతో పోస్టును అప్పగించినందుకు ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు బాలు రాజుకు కృతజ్ఞతలు తెలిపారు.

## మునుగోడులో బిజెపి నాయకుల ప్రచారం

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ: మునుగోడు ఉప ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి కొమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి గెలుపుకోసం ఈటల జమునక్కతో, బిజెపి హన్మకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మక్కతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాభోయే కాలంలో రాష్ట్రంలో బిజెపి పాలన రానుందని ప్రతి ఒక్కరు బిజెపికి పట్టం కట్టి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ ఫలాలను అందిపుచ్చుకోవాలన్నారు. రాష్ట్రంలో కుటుంబ పాలనకు రోజులు చెల్లనున్నాయన్నారు.



## దూరవిద్య పరీక్షలలో ఐదుగురు డిబార్

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు1, ప్రభాతవార్త: కాకతీయ యూనివర్శిటీ పరిధిలో జరుగుతున్న దూరవిద్య డిగ్రీ పరీక్షలలో ఐదుగురు డిబార్ అయినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి తెలిపారు. ఈ పరీక్షలలో మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇద్దరు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల కాగజ్‌నగర్‌లో ముగ్గురు డిబార్ అయినట్లు అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎ.నరేందర్ తెలిపారు.

## డిగ్రీ 3వ, 5వ సెమిస్టర్ పరీక్షల తేదీ విడుదల

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు1, ప్రభాతవార్త: కేయూ డిగ్రీ మూడవ, ఐదవ సెమిస్టర్ పరీక్ష తేదీలను పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి విడుదల చేశారు. మూడవ, ఐదవ సెమిస్టర్ పరీక్ష ఫీజును ఎలాంటి అపరాధ రుసుము లేకుండా ఈనెల 15లోపు చెల్లించాలని, మిగతా వివరాలను కేయూ వెబ్‌సైట్‌లో చూడగలరని అదనపు పరీక్షల నియంత్రణ అధికారులు డాక్టర్ మధుకర్, డాక్టర్ నరేందర్ సంయుక్తంగా తెలిపారు

# నర్సంపేట వార్త

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి




**నల్లబెల్లి, నవంబర్ 1, ప్రభాతవార్త**

మండల ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు 1930 ద్వారా పోలీసులకు సమాచారం అందించి రక్షణ పొందాలని స్థానిక ఎస్ఐ నార్లాపురం రాజారం పేర్కొన్నారు. స్థానిక పోలీస్టేషన్‌లో మంగళవారం సైబర్ నేరాల అవగాహనపై గోడ పత్రికను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సైబర్ క్రైమ్‌కు సంబందించిన కేసు మంగళవారం నమోదైందని బాదితుడు ఫేస్‌బుక్ నుండి పప్ అప్ ద్వారా అమేజాన్ కంపెనీలో వర్క్ ఫ్రమ్ హోమ్ అనే ప్రకటణ రావడంతో దానికి స ్పందించిన బాదితుడు అడ్మీషన్ రిజిస్ట్రేషన్‌కు 500 రూపాయలు పంపించిన అనంతరం మరో 500 కమీషన్ ఫీజు అని పేర్కొనగా మల్లిపంపించారు. అనంతరం శిక్షణా ఫీజు వెయ్యి రూపాయలను మరోమారు మెసేజ్ రావడంతో ఈ నేపథ్యంలో అపైంట్‌మెంట్ ఆర్డర్ కొరకు మరో వెయ్యి రూపాయలు అని మెసేజ్ రావడంతో ఇది గమణించిన బాదితుడు సైబర్ క్రైమ్‌గా ఉందని స్థానిక పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేశానడని బాదితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు. సైబర్ క్రైమ్ టోల్‌ఫ్రీనెంబర్ 1930కి బాదితుడు సమాచారం అందించడంతో కోల్పోయిన వెయ్యిరూపాయలను ఫ్రీజ్ చేయడం జరిగిందని మిగతా సంబందిత సమాచారంపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఇలాంటి వాట్సాప్, ఫేస్‌బుక్‌లలో పేరుగాంచిన కంపెనీల పేరుతో వచ్చే ఇలాంటి మోసపూరితమైన మెసేజ్‌లను నమ్మి మోసపోవద్దని ఆయన మండల ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**చెన్నారావుపేట, నవంబర్ 1, ప్రభాతవార్త**

సైబర్ నేరాల పట్ల విద్యార్థులు, యువకులు అప్రమత్తంగా ఉండాలని నెక్కొండ సిఐ హతిరామ్ అన్నారు. మండల కేంద్రం చెన్నారావుపేటలో సైబర్ నేరాలపై సిద్దార్థ గురుకుల విద్యార్థులచే మంగళవారం రాత్రి అవగాహన ర్యాలీ ఏర్పాటు చేశారు. ఇందులో పాల్గొన్న నెక్కొండ సిఐ మాట్లాడుతూ రోజు రోజుకు సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న నేపథ్యంలో దానికి అనుగుణంగానే నేరాలు, మోసాలు జరుగుతున్నాయన్నారు. దీనిపై అవగాహన పెంచుకొని అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే 1930 నెంబర్‌ను సంప్రదించాలన్నారు. అలాగే విద్యార్థులు మొబైల్ ఫోన్, నెట్ వాడకాన్ని దూరంగా ఉండి చదువులపై దృష్టి పెట్టాలన్నారు. వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులు చదువులపై ఏకాగ్రత పెంచుకోవాలన్నారు. ఎలాంటి ఆదప సమయం వచ్చిన వెంటనే పోలీసులను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మహేందర్, గురుకులం కరస్పాండెంట్ కందిగోపాల్‌రెడ్డి, ప్రిన్సిపాల్, కర్ణాకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఫర్టిలైజర్ షాపుల ఆకస్మిక తనిఖీ



**నల్లబెల్లి, నవంబర్ 1, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ షాపులను మంగళవారం ఏడిఏ శ్రీనివాసరావు బృందం ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ముందుగా షాపులలోని లైసెన్స్‌లను ఆయా కంపెనీల అనుమతులకు సంబందించిన పత్రాలను ఆయన క్షున్నంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీలర్ షాపు నిర్వాహకులు బిల్లు పుస్తకాలను, ధరల పట్టికలు, రికార్డులు పరిశీలించే విధంగా ఉండాలని ఆయన షాపు యజమానులకు ఆదేశించారు. లైసెన్స్ కాపీలో నమోదు కాని పీసీలను విక్రయించకూడదని అలా విక్రయిస్తే శాఖాపరమైన చర్యలు చేపడుతామని ఆయన హెచ్చరించారు. రైతులకు కొనుగోలు చేసిన పురుగుల మందులకు తప్పనిసరిగా బిల్లు అందజేయాలని ఆయన పేర్కొన్నారు. వీరి వెంట మండల వ్యవసాయాధికారి ఆర్ పరమేష్, తదితరులు ఉన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన టిఆర్ఎస్ నాయకులు

**మామునూర్ నవంబర్ 1ప్రభాతవార్త:**

గ్రేటర్ వరంగల్ 43డివిజన్లోని జక్కులుద్ధి గ్రామం నందు బాబు 60 సం మామునూర్ గ్రామానికి చెందిన ఈదురు లక్ష్మి 80సం అనారోగ్యంతో మృతి చెందగా స్థానిక టిఆర్ఎస్ నాయకులు పరామర్శించి వారి పార్థివ దేహనికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబాన్ని ఓదార్చి దహన సంస్కారాలకు సహకరించినారు. ఈ కార్యక్రమంలో ఈదురు విక్టర్, డివిజన్ అధ్యక్షులు అక్కపల్లి స్పందన్ గౌడ్ గ్రామపాటి అధ్యక్షులు కాబట్టి సారయ్య మైదం శేఖర్ ఉద్యమకారులు బి. జయశంకర్ ఎస్సీసెల్ అధ్యక్షులు సింగరపు చక్రపాణి కార్యదర్శి ఎర్రఅనిల్ యూత్ నాయకులు వడ్డేపల్లి వంశీ తదితరులు పాల్గొన్నారు.ప్రగాఢ సానుబూతి తెలియజేసినారు.

## పాపన్న గౌడ్ జయంతి,వర్ధంతిలను అధికారికంగా ప్రకటించడం హర్షనీయం



**నర్సంపేట, నవంబర్ 01, ప్రభాతవార్త**

తొలి బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ జయంతి,వర్ధంతి వేడుకల నిర్వహణను తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడం హర్షనీయమని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల రమేష్ గౌడ్ తెలిపారు.నర్సంపేట పట్టణంలోని పాపన్న గౌడ్ (పాఖాలా) సెంటర్లోని పాపన్న గౌడ్ విగ్రహానికి రమేష్ గౌడ్ ఆ సంఘం నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని ఆగస్టు 18న,వర్ధంతి ఏప్రిల్ 2న నిర్వహించేందుకు జీ.వో.జారీ చేయడం శుభ పరిణామన్నారు.దీని వలన సర్వాయి పాపన్న గౌడ్ చరిత్ర స్మరిస్తూ రేపటి భవిష్యత్ తరాలకు తెలుసుకునే అవకాశం ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు.సర్వాయి పాపన్న బహుజనుల హృదయాలలో పోరాడు తత్వాన్ని,ధైర్యాన్ని నింపి బహుజన రాజ్య స్థాపనకు శ్రీకారం చుట్టరన్నారు.అంతటి గొప్ప వీరుని చరిత్ర కాల గర్భంలో కలిసే విధంగా నాటి నావాబుల ప్రభుత్వం బందిపోటుగా ముద్ర వేసిందని రమేష్ గౌడ్ ఆరోపించారు.జీవో జారీ చేసిన సీఎం కేసీఆర్, అబ్కారి శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్‌లకు రమేష్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ఇటీవల కాలు విరిగి ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న టీఆర్ఎస్ నాయకులు పుల్లూరు స్వామి గౌడ్‌ను గౌడ సంఘం నాయకులు పరామర్శించారు.ఈ కార్యక్రమంలో గౌడ నాయకులు సొల్తీ సారయ్య గౌడ్, గంప పాజేశ్వర్ గౌడ్, ఊడ్గుల శ్రీనివాస్ గౌడ్, గోడిశాల సదానందం గౌడ్, మాచర్ల ఐలుమల్లు గౌడ్, మద్దెల సాంబయ్య గౌడ్, గోపగాని వెంకటేశ్వర్లు గౌడ్, శీలం వీరన్న గౌడ్, జూలూరి హరిప్రసాద్ గౌడ్, తాళ్లపెల్లి కృష్ణ గౌడ్, సొల్తీ చిన్న సాంబయ్య గౌడ్, బోడిగే నవీన్ గౌడ్, గండు రవి గౌడ్, సొల్తీ అనిల్ గౌడ్, రాము గౌడ్, రాజు గౌడ్, హరీష్ గౌడ్, నవీన్ గౌడ్, సంతోష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## హక్కుల సాధన కోసం ఉద్యమించాలి

**దుగ్గొండి, నవంబర్ 1, ప్రభాతవార్త**



మండల కేంద్రంలో మంగళవారం భవన నిర్మాణ కార్మిక సంఘం పోస్టర్‌ను ఆవిష్కరించారు. మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు మహబూబాబాద్‌లో జరిగే మూడో రాష్ట్ర మహాసభలకు అత్యధికంగా తరళిరావాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కేంద్ర కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లు కుదించి కార్పొరేట్ సంస్థలకు మేలు చేసేవిధంగా కార్మికులకు అన్యాయం చేశారన్నారు. కార్మికులు ఒకే తాటిపై నిలబడి హక్కుల సాధన కోసం పోరాటాలు చేయాలన్నారు. ఈ నెల 8వ తేదిన మహబూబాబాద్‌లో గాంధీ పార్కు నుండి ఫాతిమ స్కూల్ వరకు ప్రదర్శనగా బహిరంగ సభ జరుగుతుందన్నారు. ఈ బహిరంగ సభకు భవన కార్మికులందరు తరళిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో బొజ్జ సంపత్, చిరంజీవి, రమేష్, దయాకర్, రాజు, మహేందర్, మొగిళి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సోలర్ లైట్లను సద్వినియోగం చేసుకోవాలి

**ఖానాపురం, నవంబర్ 1, ప్రభాతవార్త**

విద్యార్థులు చదవులకు ఎలాంటి అంతరాయం లేకుండా సోలర్ లైట్లను సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి ప్రకాష్‌రావు అన్నారు. ఖానాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సోలర్ లైట్లను పాఠశాలలో విద్యార్థులకు అందజేశారు. ప్రధానోపాధ్యాయులు ఎన్‌వీవీకేఎస్ నాయకుడు, జడ్పిహెచ్ఎస్ ఖానాపురం ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సీహెచ్ వజ్రం, డీ.విజయ, ఎఫ్,రవికుమార్, జీ.సరిత, సీతారాములు, బీ.శశికుమార్, ఎండి.రఫి, సీమెచ్ రాందాస్, డీ మల్లయ్య, రాంమోహన్‌రావులు పాల్గొన్నారు.

## బాదిత కుటుంబానికి నాగుర్ల పరామర్శ

**నడికూడ,ప్రభాతవార్త:**

నడికూడ మండల కేంద్రంలో ఇటీవల జరిగిన ఎడ్లబండి ప్రమాదంలో ఒజ్జెల మల్లేష్ కు గాయాలయి అతడి కుమారుడు సాయి మృతి చెందగా వారి కుటుంబాన్ని తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన చైర్మన్ నాగుర్ల వెంకన్న పరామర్శించి ఆర్థిక సాయం చేశారు.ప్రమాదం ఎలా జరిగిందని తెలుసుకుకొని మల్లేష్‌కు మనోధైర్యాని నింపారు.పరామర్శించిన వారిలో తెలంగాణ బిసి సంఘం రాష్ట్ర రైతు విభాగం అద్యక్షుడు వరికెల కిషన్ ఆర్ఎంపి పిఎమ్‌పి జిల్లా అద్యక్షుడు నాగుర్ల సంతోష్,నాగుర్ల యువసేనా నాయకుడు లోకటి నగేష్,ఆరె సంఘం గ్రామ అద్యక్షుడు ఏండిగ వెంకటేశ్వర్లు,రైతు నాయకుడు వాంకె రాజు,మొర్రి నాగరాజు,చేరాలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయ చైర్మన్‌కు సన్మానం

**ములుగు, నవంబర్ 1, ప్రభాతవార్త :**

ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్‌ను లక్ష్మీదేవిపేట గ్రామీణ గ్రంథాలయ నూతన కమిటి అధ్యక్షులు బీరెల్లి మనోజ్, సభ్యులు మంగళవారం ములుగులో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా గ్రంథాలయం చైర్మన్‌గా గోవింద్ నాయక్ నియామకం పట్ల తాము ఎంతో సంతోషంగా ఉన్నామని అన్నారు. గ్రామ ప్రజల సమక్షంలో గ్రామీణ గ్రంథాలయం కమిటీ ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. గ్రంథాలయం అభివృద్ధికి జిల్లా గ్రంథాలయం తరపున సహకారం అందించాలని వారు గోవింద్ నాయక్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.త

# టీఎన్జీఓస్ వైఖరి అభ్యంతరకరం

## తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్

*ములుగు టౌన్, నవంబర్ 01, ప్రభాతవార్త*

టీఎన్జీఓస్ వైఖరి అభ్యంతరకరమని తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుల్లగట్టు సంజీవ,అన్నవరం రవికాంత్‌లు అన్నారు.మధ్యాహ్న భోజన విరామ సమయంలో తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసిన అనంతరం (టీఈఏ) ములుగు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయుల కోసం పోరాడాల్సిన సంఘాల నాయకులు వారి వ్యక్తిగత స్వార్థం కోసం పనిచేస్తూ తెలంగాణ ఉద్యోగుల భవిష్యత్‌ని తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు.గత ఎనిమిదేళ్లుగా ప్రభుత్వం నుండి నామమాత్రంగా వచ్చే బెనిఫిట్స్ కాకుండా టీఎన్జీఓ సంఘాలు పోరాడి ఒక సమస్యను అయిన పరిష్కరించారా అని ప్రశ్నించారు.317 జీఓ, పెండింగ్ డీఏలు, పీఆర్సీ బకాయిలు 18 వాయిదాలు, మ్యూచువల్ ట్రాన్స్‌ఫర్లు, సీపీఎస్ రద్దు చేయాలని కోరుతూ ఒక రోజైనా ప్రయత్నించారా అని విమర్శించారు.సమస్యలపై పోరాడాల్సిన నాయకులు ఎన్నికల సమయంలో సీసీఏ నిబంధనలను అనుసరించి ఉండాలని,ఉద్యోగులకు సమాధానం చెప్పేలాగా ఉండాలని హితవు పలికారు.ఆఖరికీ డీఏ ఇస్తే పాలాభిషేకాలు చేసే స్థాయిలో దిగజారిన సంఘాలతో ఇంతకు మించి ఏం కోరుకుంటామని ఎద్దేవా చేశారు.ఉద్యోగ ఉపాధ్యాయులు తమ సమస్యలపై పోరాడే సంఘాలని గుర్తించాలని, ఆ సంఘాలకే మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై చిత్తశుద్ధి ఉంటే రాష్ట్ర ప్రభుత్వానికి నోటీస్ ఇచ్చి పెండింగ్‌లో ఉన్న ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలపై రాష్ట్ర వ్యాప్త పోరాటం ప్రారంభించాలని డిమాండ్ చేశారు.అలా జరగని పక్షంలో ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలను రాష్ట్రస్థాయిలో ఏకం చేసి మీ వైఖరిని ఎండగడతామని హెచ్చరించారు.ఏదైనా సంఘం నాయకులకు రాజకీయాలపై మక్కువ ఉంటే ఉద్యోగాలకి రాజీనామా చేసి రాజకీయాలలో చేరండని అన్నారు.మీ స్వలాభాల కోసం ఉద్యోగస్తులను బలి చేయకండని ఉద్బోద చేశారు.వీర్వోల వ్యవస్థను రద్దుచేసి వారి సర్వీస్‌ను ఎలా వాడుకుంటారో తెలియని పరిస్థితిలో నాయకులు ఎక్కడికి పోయారని, రాష్ట్రవ్యాప్తంగా వీఆర్ఏలు నెలల తరబడి ధర్నాలు చేస్తున్నప్పుడు వారి వైపు చూడకుండా వారి భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారేలా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉద్యోగుల శ్రేయస్సుకై 2023 పీఆర్సీ కొరకు డిమాండ్ చేయాలని, అన్ని సంఘాలతో సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టీఈఏ ములుగు జిల్లా గౌరవ అధ్యక్షుడు మడుగూరి నాగేశ్వరరావు, కోశాధికారి సరిత, జిల్లా ఉపాధ్యక్షులు బోడ కుమారస్వామి, ములుగు పట్టణ అధ్యక్షుడు కలాలి మొగిలి, సూరయ్య, సుజాత, లావణ్య,రేణుక, సరిత, వెంకటేష్, భాస్కర్, సదానందం, రాజు, శశికాంత్ లు పాల్గొన్నారు.




# ములుగు వార్త

## టిఆర్ఎస్ స్పందన ఓర్వలేకనే బిజెపి దాడులు

### ములుగు జడ్పీ చైర్మన్‌పై దాడి అమానుషం

### టిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్

*ములుగు, నవంబర్ 1, ప్రభాతవార్త :*

మునుగోడులో టిఆర్ఎస్ పార్టీ స్పందన ఓర్వలేకనే జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ పై బిజెపి కార్యకర్తలు దాడి చేశారని, ఇది సరైంది కాదని టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బాదం ప్రవీణ్ అన్నారు. మునుగోడు



ఉప ఎన్నికలో ప్రచారం నిర్వహిస్తున్న జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్‌పై బిజెపి నాయకులు దాడి చేయడంతో నిరసనగా ములుగులో బాదం ప్రవీణ్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బాదం ప్రవీణ్ మాట్లాడుతూ మునుగోడులో టిఆర్ఎస్ పార్టీకి ప్రజల్లో ఉన్న స్పందనను చూడలేక బిజెపి నాయకులు కుట్రపూరితంగా వ్యవహరిస్తూ దాడులకు పాల్పడుతున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, జడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి, ఎంపీటీసీలు రమేష్ రెడ్డి, విజయ్ రాం నాయక్, సమ్మయ్య, పట్టణ అధ్యక్షులు చెన్న విజయ్, సీనియర్ నాయకులు వేల్పూరి సత్యానారాయణ రావు, కేశెట్టి కుటుంబ రావు, మైనార్టీసెల్ నాయకులు రాజా హుస్సేన్, పీఏసీఎస్ డైరెక్టర్ బైకాని సాగర్, ఆత్మ డైరెక్టర్ గడ్డం భద్రయ్య, వార్డు సభ్యులు నవీన్, సాగర్, గోపి సీనియర్ నాయకులు మేడారం బోర్డు డైరెక్టర్ సానికొమ్ము ఆదిరెడ్డి, గడ్డమీది భాస్కర్, ముడుతనపల్లి మోహన్, నగేష్, ఎస్టీసెల్ అధ్యక్షులు రాందాస్, బోడ రాములు పాల్గొన్నారు.

## టీఆర్ఎస్ నాయకులపై బిజేపి గుండాగిరి. మల్లారెడ్డి.

### ఓటమి భయంతోనే దాడులు

### మునుగోడులో బిజేపీకి గుణపాఠం తప్పదు

### బిజేపీ దాడులను తిప్పికొడతాం

*మంగపేట నవంబర్1, ప్రభాతవార్త.*

మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా బిజేపీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తన డబ్బు బలంతో కిరాయి గుండాలను, తన పలుకుబడిని పలివెల గ్రామ ప్రజలపై, టిఆర్ఎస్ నాయకులపై దాడి చేయించిన ఘటనను మంగపేట మండల ఇంచార్జి తుమ్మ మల్లారెడ్డి, మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మీనారాయణ మంగళవారం తీవ్రంగా ఖండించారు. గంపోనిగూడెంలో బిజేపీ నాయకుల దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. నేడు బిజేపీ గుండాలు చేసిన దాడిని దేశం మొత్తం చూస్తున్నారని దీనిపై ప్రజలు ఆలోచన చేయాలని వారు పేర్కొన్నారు. తెలంగాణాలో బిజేపీ మనుగడ కోసమే ఇటువంటి చిల్లర రాజకీలు చేస్తున్నారని గ్రామస్తులపై, టిఆర్ఎస్ నాయకులపై దాడి చేయడం హేయమైన చర్యగా వారు అభివర్ణించారు.

మునుగోడులో బిజేపీ అభ్యర్థి ఓటమి భయం వారిలో కనిపిస్తుందని అందుకే ఇంత దిగజారి దాడులు చేస్తున్నారని వారు విమర్శించారు. మునుగోడులో ఉప ఎన్నికల ప్రచారంలో బాగంగా ములుగు జెడ్పీ చైర్మెన్ కుసుమ జగదీష్ శాంతి యుతంగా ఇంటింటీ ప్రచారం చేస్తుంటే బిజేపీ గుండాలు రాళ్ళదాడి చేయడం దారుణమైన సంఘటన అని మండి పడ్డారు. జెడ్పీ చైర్మెన్ జగదీష్‌పై రాళ్ళతో దాడి చేసి గాయపరిచారని చేయడం సరైంది కాదని తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. గుండాగిరి చేస్తున్న బిజేపీ అభ్యర్థికి మునుగోడు ప్రజలు గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజూయాదవ్, మల్లూరు దేవస్థానం చైర్మెన్ నూతలకంటి ముకుంధం, పీఏసిఎస్ డైరెక్టర్‌లు నర్రా శ్రీధర్, అచ్చ సత్యనారాయణ, సిద్దంశెట్టి లక్ష్మణ్‌రావు, మంగపేట పార్టీ అధ్యక్షులు నూనె లింగయ్య, మండవ రామక్రిష్ణ, ఎస్టీసెల్ మండల అధ్యక్షులు తోలెం నర్సింహారావు, మైనార్టీ మండల అధ్యక్షులు అఫ్జల్, మల్లూరు దేవస్థానం డైరెక్టర్ గాదె శ్రీనివాసాచారి, మంగపేట షోషల్ మీడియా ఇంచార్జి గుడివాడ శ్రీహరి, మండల నాయకులు చిట్టిమల్ల సమ్మయ్య, పోలిన హరిబాబు, కుంటా ఏడుకొండలు, అన్వర్, యాకూబ్, బుట్టో, రావుల రమణ, సీతయ్య, చల్లగురుగుల తిరుపతి, పున్నెం అనీల్‌రెడ్డి, ఆకుల ప్రభాకర్, మల్లేష్, యాసం హరీష్, పాల్గొన్నారు.



## బీజేపీ దిష్టిబొమ్మ దగ్ధం

### జెడ్పి చైర్మన్‌పై బీజేపీ దాడి హేయమైన చర్య

### బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సునీల్ కుమార్

*ఏటూర్‌నాగారం, నవంబర్ 1,ప్రభాతవార్త:*

మునుగోడు నియోజకవర్గంలోని పలిమెల గ్రామంలో ప్రచారం చేస్తున్న ములుగు జిల్లా పరిషత్ చైర్మన్ కుసుమ జగదీష్‌పై రాళ్ల దాడిని నిరసిస్తూ స్థానిక బస్టాండ్ సెంటర్ నందు బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో బీజేపీ దిష్టి బొమ్మ దహనం చేశారు. అనంతరం మండలపార్టీ అధ్యక్షులు గడ్దాసు సునీల్ కుమార్ మాట్లాడుతూ జెడ్పి చైర్మన్ కుసుమ జగదీష్‌పై బీజేపీ దాడి హేయమైన చర్య అన్నారు. తెలంగాణ ప్రజలు మునుగోడు ఎన్నికలలో బీజేపీకి తగిన గుణపాఠం చెబుతారని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆప్షన్ సభ్యురాలు ఎండి. వలి యాబీ సలీం, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, కన్నాయిగూడెం మండల అధ్యక్షులు సుబ్బుల సమ్మయ్య, వాజేడు మండలపార్టీ అధ్యక్షులు కూనూరు మహేష్, ఎంపీటీసీ కుమ్మరి స్వప్న చంద్రబాబు, బాసాని శేఖర్, చింతగూడెం సర్పంచ్ దుర్గం నారాయణ, రాం నర్సయ్య, వావిలాల రాంబాబు, భట్టు రమేష్, కందకట్ల శ్రీనివాస్, సర్దార్ పాషా, పల్ల రఘు,చిప్ప అశోక్, కొండాయి చిన్ని టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## విద్యార్థులకు అండగా నిలిచిన దాత లక్ష్మణ్‌బాబు

### వార్త కథనానికి స్పందన

### పలువురి అభినందనల వెల్లువ

### ఎన్ని వినతులు సమర్పించినా స్పందించని అధికారులు

*ఏటూర్‌నాగారం, నవంబర్ 1,ప్రభాతవార్త:*

తాగునీరు లేక విద్యార్థుల విల ... విల అనే వార్త కథనానికి స్పందించిన దాత బీఆర్ఎస్ ములుగు జిల్లా సీనియర్ నాయకులు కాకుల మర్రి లక్ష్మీ నర్సింహారావు (లక్ష్మణ్‌బాబు) విద్యార్థులు అండగా నేనున్నాను అంటూ ముందుకు వచ్చి తన సొంత ఖర్చులతో పప్కాపురం పాఠశాల ఆవరణలో బోరు వేయిస్తానని మంగళవారం భూమి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు లక్ష్మణ్ బాబును అభినందించారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు లక్ష్మణ్‌బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజలు విద్యార్థుల తాగునీటి కష్టాలపై అధికారులకు ఎన్ని సార్లు వినతులు అందించినా స్పందించలేదని, విద్యార్థుల తాగునీటి సమస్య, అపరిశుభ్రమైన మరుగుదొడ్లు, మధ్యాహ్న భోజన తయారీకి పంట పొలాల నీరే దిక్కయిందని ఇన్నాళ్లకు విద్యార్థుల కష్టాలు తీరాయని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాకులమర్రి పదీప్‌రావ్, భాస్కర్‌రావు, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సర్వర్ అహ్మద్, విద్యా కమిటీ చైర్మన్ ధార సమ్మక్క, శివాలయం చైర్మన్ తాడూరి రఘు, మెరుగు వెంకటేష్, బట్ట కొమరయ్య, మండల కో ఆప్షన్ మెంబర్ ఖలీల్, బాసాని శేఖర్, గార ఆనంద్, దడిగల లక్ష్మణ్, ఎర్రెల సారయ్య, మాజీ ఎంపీటీసీ వేల్పుల సమ్మక్క, గ్రామస్థులు మెట్టు నాగరాజు, మర్రి శ్రీనివాస్, శివ, రాజ్ కుమార్, మంజుల, ఉదయ, రాజు, సంతోష్, రామకృష్ణ పాల్గొన్నారు.


...గునీరు లేక విద్యార్థులు విల ...విల



# మరోసారి పంటలను పరిశీలించిన అధికారులు శాస్త్రవేత్తలు

**చెన్నారావుపేట, నవంబర్ 1, ప్రభాతవార్త**

నకిలీ విత్తనాలతో దెబ్బతిన్న పంటలను అధికారులు, శాస్త్రవేత్తలు మంగళవారం మరోసారి పరిశీలించిన సంఘటన మండలంలోని ఎల్లాయిగూడెం గ్రామ సమీపంలో నెలకొంది. చెరువుకొమ్ముతండా, పదహారుచింతల్, బోడమాణిక్యతండా, ఎల్లాయిగూడెం గ్రామాలకు చెందిన సుమారు 56మంది రైతులు వరంగల్ స్టేషన్ రోడ్డులోని శ్రీగణపతి సీడ్స్, ఫెస్టిసైడ్ నుండి రాజాగోల్డ్ రకం వరి విత్తనాలు కొనుగోలు చేశారు. సుమారు 56మంది రైతులు 200 ఎకరాల్లో వరి పంటలు సాగు చేశారు. అట్టి పంటలు ఏపుగా పెరగడంతో రైతులు సంతోషం వ్యక్తం చేశారు. వారి సంతోషం మూడునాళ్ల ముచ్చటగానే మారిపోయింది. వరి పంట ఏపుగా పెరిగి గొలుసు విడిచే దశలో నాసీరకంగా తేలిపోయింది. వేసిన పంటలు 50 శాతం పైగా దెబ్బతిన్నాయి.

**గతంలో కలెక్టర్‌కు ఫిర్యాదు**

కాగా నకిలీ విత్తనాలతో తాము నష్టపోయామంటూ గతంలో రైతులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా స్థాయి అధికారులు సంబందిత వ్యవసాయ శాస్త్రవేత్తలు ఇప్పటికే పలు దఫాలుగా గ్రామాలకు చేరుకొని పంటలను పరిశీలించారు. ఇదే క్రమంలో అక్కడికి చేరుకున్న సీడ్స్ కంపెని బాధ్యులను చుట్టుముట్టి గేరావ్ చేసిన విషయం తెలిసిందే. వ్యాపారులు తమను నట్టేట ముంచారని గిరిజన రైతులు ఆందోళన కొనసాగించారు. అనంతరం పోలీసుల జోక్యంతో వారు ఆందోళన విరమించారు.

**మరోసారి అధికారుల సందర్శణ**

కాగా కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులు మరోసారి పంటలను పరిశీలించారు. జిల్లా అగ్రికల్చర్ అధికారిణి ఉషాదయాల్‌తో పాటు పలువురు వ్యవసాయ శాస్త్రవేత్తలు, ఏఇవో రఘులు దెబ్బతిన్న వరి పంటలను పరిశీలించారు. వివిధ కోణాల్లో పంటలను పరిశీలించి రైతులతో మాట్లాడి వివరాలు నమోదు చేసుకున్నారు.

**న్యాయం చేయాలంటూ రైతుల వేడుకోలు**

కాగా అధికారులు వచ్చిన విషయం తెలుసుకున్న బాదిత రైతులు వెంటనే అక్కడికి తరలివచ్చారు. తమకు జరిగిన అన్యాయంపై వారితో గోడు వెల్లబుచ్చుకున్నారు. పంటలను నమ్ముకొని జీవనం సాగించే తమకు విత్తన వ్యాపారులు మోసం చేశారంటూ వారు వాపోయారు. దీనిపై అధికారులు స్పందించి తమకు నష్టపరిహారం అందేలా చూడాలని బాదిత రైతులు బోడ రవినాయక్, బానోతు సార్య, కీమానాయక్, కేశవులు, మోహన్‌నాయక్, రవి తదితరులు కోరారు.





# పర్యావరణ సమతుల్యతను కాపాడాలి

## గ్రీన్ ఇండియా అవార్డు గ్రహీత సమ్మయ్య వెటర్నరీ జిల్లా వైద్యాధికారి విజయ భాస్కర్



**ములుగు, నవంబర్ 1, ప్రభాతవార్త :**

పర్యావరణ సమతుల్యతను కాపాడెందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని గ్రీన్ ఇండియా అవార్డు గ్రహీత సమ్మయ్య, వెటర్నరీ జిల్లా అధ్యక్షులు విజయ భాస్కర్ లు అన్నారు. జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా పశువులలో వచ్చే లంపిస్కిన్ డిసీజ్ ముద్ద చర్మ వ్యాధిపై అవగాహన సదస్సును పశు సంవర్ధకశాఖ కార్యాలయం ఆవరణలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆవరణలో సీతాఫలం, నేరేడు పండ్ల చెట్లను నాటారు. ఈ సందర్భంంగా వారు మాట్లాడుతూ పర్యావరణం కలుషితం అవుతుందని, దీనిని పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిఇపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 50 పశువులను పరీక్షించి ఎల్ఎస్‌డి నిరోధక వ్యాక్సిన్ వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డా. కరుణాకర్, డా. శ్రీధర్ రెడ్డి, సిబ్బంది బి. ప్రసన్న, సుదర్శన్, రాజ్‌కుమార్, మధు, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పంట నమోదును పరిశీలించిన జిల్లా అధికారి

**నల్లబెల్లి, నవంబర్ 1, ప్రభాతవార్త**

మండలంలోని ఆయా గ్రామాలలో రైతులు సాగు చేసుకుంటున్న పంటలను నమోదు చేసే ప్రక్రియను జిల్లా వ్యవసాయాధికారి ఉషాదయాల్ మంగళవారం పరిశీలించారు. ముందుగా మండలంలోని శనిగరం, రుద్రగూడెం గ్రామాలలోని ఆయా పంటలను పరిశీలించి పంట నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని ఏఈవోలను ఆదేశించారు. అనంతరం పత్తి, వరి, వేరుశనగ, మొక్కజొన్న పంటలకు వచ్చే వైరస్ తెగుళ్లకు సంబందించిన నివారణకు ఏయే పురుగుల మందులు వాడాలో రైతులకు ఆమె అవగాహన కల్పించారు. వీరి వెంట ఎన్ఎఫ్ఎస్ఎం అధికారి సారంగం, ఏఈవో సాధన తదితరులు ఉన్నారు.



# దుకాణదారుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఈవో

**కురవి, నవంబర్, 01, ప్రభాతవార్త॰**

మండల కేంద్రంలోని దేవస్థాన దుకాణదారులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని దుకాణదారులు ఆరోపిస్తున్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ దేవస్థానం షాపింగ్ కాంప్లెక్స్ నందు గల దుకాణ సముదాయాలను ప్రతి సంవత్సరం సీల్డు టెండర్, బహిరంగ వేలం ద్వారా నిర్వహిస్తూ ఉండేవారు. ఈ విషయానికి సంబంధించి గత సంవత్సరం కరోనా ద్వారా వ్యాపారాలు నిర్వహించుకోలేక దుకాణదారులకు నష్టం జరిగిందని కోర్టును ఆశ్రయించినప్పటికీ ఈవో సత్యనారాయణ దానిని పట్టించుకోకుండా వేలం పాట నిర్వహించేందుకు సమయం కూడా ఇవ్వకుండా దుకాణదారులను ఇబ్బందిపెడుతున్నారన్నారు. ప్రతి సంవత్సరం నిర్వహించే వేలం పాటలను పేపరు స్టేట్‌మెంట్ ద్వారా వారం రోజుల గడుపు ఇవ్వాల్సి ఉన్నప్పటికీ షెడ్యూల్‌ను విడుదల చేసి దుకాణదారులను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖాధికారులు స్పందించి దుకాణదారులకు న్యాయం చేయాలని కోర్టు ఉత్తర్వులు వచ్చేవరకు వేలంపాట నిలిపివేయాలని కోరుతున్నారు.

# పరిశ్రమల స్థాపనకు ఔత్సాహికులను ప్రోత్సహించాలి

## అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కె. శశాంక

**మహబూబాబాద్, ప్రభాతవార్త:**

పరిశ్రమ స్థాపనలో అర్హులైన యువత ఉపాధి పొందేందుకు పిఎంఈజిపి పథకాన్ని విస్తృతపరచాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కాన్ఫరెన్సు హాల్లో జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో బ్యాంకర్లు, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి ఎంప్లాయ్‌మెంటు గ్యారంటీ ప్రోగ్రాం కింద జిల్లాకు నిర్ధేశించిన లక్ష్యాలను అధిగమించాల్సి ఉన్నందున అర్హులైన లబ్ధిదారులను గుర్తించాలన్నారు. జిల్లాలో చిన్నతరహా పరిశ్రమలకు అవకాశాలు ఉన్నాయని అర్హులైన లబ్ధిదారులను గుర్తించి పరిశ్రమలను చేపట్టే విధంగా ప్రోత్సహించాలన్నారు. నవంబర్ రెండో మాసంలో పరిశ్రమల స్థాపనపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పరిశ్రమల స్థాపనలో జాప్యం చేయరాదన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి సత్యనారాయణ, జిల్లా కెవిఐసి నోడల్ అధికారి రాజేష్ కుమార్, ఎల్‌డిఎం సత్యనారాయణ



మూర్తి, బ్యాంకు అధికారులు, పాల్గొన్నారు.

# పైలేరియా వ్యాదిపై జాగ్రత్తలు తీసుకోవాలి

**దుగ్గొండి, నవంబర్ 1, ప్రభాతవార్త**

పైలేరియా వ్యాది రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కీటకజనిత వ్యాదుల నియంత్రణ అధికారి డాక్టర్ మధుసుధన్ అన్నారు. మండలంలోని కేశవపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం పైలేరియా వ్యాది గ్రస్తులకు కిట్లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెంగ్యూ, పైలేరియా వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. వ్యాది రాకుండా తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దోమలు రాకుండా దోమ తెరలు వాడాలన్నారు.

కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యాల భారిన పడవద్దన్నారు. పైలేరియా వ్యాది గ్రస్తులకు బకెట్ మగ్గు, టవల్స్, సోప్స్, ఇంటిమెంట్ అందజేశారు. సిబ్బంది ప్రతి వారం డ్రైడే ప్రోగ్రామ్ నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ స్వప్న, హెల్త్ సూపర్‌వైజర్ సదానందం, అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ శ్రీనివాస్, స్టాఫ్ నర్సు రజిత, హెల్త్ అసిస్టెంట్ గొడిశాల భాస్కర్‌గౌడ్, ఏఎన్ఎంలు రాజకుమారి, యశోద, లలిత, అనిత, రమ్య, సిబ్బంది పాల్గొన్నారు.



# పట్టపగలే వెలుగుతున్న విద్యుత్ దీపాలు

**మరిపెడ, నవంబర్, 01, ప్రభాతవార్త:**



మున్సిపాలిటీ కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర సినిమా థియేటర్ బజార్ నందు సోమవారం మధ్యాహ్నం వీధి లైట్లు వెలగడంతో పట్టణవాసులు ఇది పగలా! లేక రాత్రివేళా? అనే సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. వీధి లైట్లకు ఆఫ్, ఆన్ స్విచ్ లేకపోవడంతో రాత్రి పగలు అనే తేడా లేకుండా లైట్లు వెలుగుతున్నాయి. పట్టపగలు లైట్లు వెలగడంతో ప్రభుత్వం సొమ్ము వృధా అవడం పట్ల పట్టణ ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ వీధి లైట్లే మున్సిపాలిటీ అధికారులకు విధుల పట్ల ఉన్న నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం అని మున్సిపాలిటీ ప్రజలు బహిర్గతంగా చర్చిస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు నిద్రమత్తును వదిలి వీధి లైట్లకు ఆఫ్, ఆన్ స్విచ్‌లను ఏర్పాటుచేసి విధులను అంకిత భావంతో నిర్వర్తించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# వడ్డెర సంఘం యూత్ అధ్యక్షునిగా రాజు

**ఎల్కతుర్తి, నవంబర్ 1, ప్రభాతవార్త**

వడ్డెర సంఘం యూత్ అధ్యక్షునిగా గోపాల్‌పూర్ గ్రామానికి చెందిన సూరా సాంబరాజు, ప్రధానకార్యదర్శిగా గండికోట రంజిత్, కార్యవర్గ సభ్యులుగా గండికోట సాంబరాజు, ప్రధానకార్యదర్శిగా గండికోట రంజిత్, కార్యవర్గ సభ్యులుగా జంపయ్య, సూర మొగిలి, కొమురయ్య, కుమార్, కనకయ్యలను ఎన్నుకున్నారు. అనంతరం సూర సాంబరాజు మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. వడ్డెర కులస్థుల సమస్యలను స్థానిక ఎమ్మెల్యే సతీష్ కుమార్, అధికారుల దృష్టి తీసుకెళ్లి ప్రతి ఒక్క వడ్డెర కులస్థులు నావంతు న్యాయం చేసి నాపై పెద్దలు అనుమతితో నడుచుకుంటానని ఈ సందర్భంగా అన్నారు. నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా సమస్యలను తీర్చే దిశగా ప్రయత్నిస్తానని ఈ సందర్భంగా అన్నారు.

# పట్టణ ప్రగతిలో గుర్తించిన సమస్యలను త్వరగా పరిష్కరించండి

## నగర మేయర్ గుండు సుధారాణి

## అభివృద్ధి పనుల ప్రగతిని అధికారులతో సమీక్షించిన మేయర్



ప్రభాతవార్త, పోచమ్మమైదాన్

పట్టణ ప్రగతి కార్యక్రమంలో గుర్తించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని నగరమేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో జరిగిన పట్టణ ప్రగతి, సాధారణ, ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల క్రింద గత 4 విడతలలో పట్టణ ప్రగతి పనులు, నగరబాటలో గుర్తించిన అభివృద్ధి పనుల పురోగతి, తదితర అంశాలపై నియోజకవర్గాల వారీగా అధికారులతో కూలంకుషంగా సమీక్షించడంతో పాటు పనులను వేగవంతంగా చేయుటకు దిశా నిర్దేశనం చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగర బాట కార్యక్రమంలో గుర్తించి కొనసాగుతున్న అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని, టెండర్ అయిన పనులను తక్షణమే ప్రారంభించాలని, 4వ విడత పట్టణ ప్రగతి కార్యక్రమంలో గుర్తించిన అభివృద్ధి ఇంజనీరింగ్, మంచినీటి సరఫరాలకు సంబంధించి సమస్యలను పరిష్కరించుటకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. నగర వ్యాప్తంగా రోజువారీ మంచినీట సరఫరాలో అంతరాయం కలగకుండ పటిష్ట చర్యలు చేపట్టాలని అంతేకాకుండా లీకేజీలను ఎప్పటికప్పుడు అరికట్టాలని, పైపులైన్ల రెస్టోరేషన్, అవసరమైన ప్రాంతాల్లో అంతర్గత నీటి పైపులైన్లు వేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, ఈఈలు శ్రీనివాసరావు, రాజయ్య, బీఎల్ శ్రీనివాసరావు, డీఈలు రవికిరణ్, రవికుమార్, సంతోష్ బాబు, నరేందర్, సారంగం, ఏఈలు హరి, హబీబుద్దీన్, రామన్న, ముజమ్మిల్, అజ్మీరా శ్రీకాంత్, అరవింద తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ వార్త

# చేపల చెరువులను పరిశీలించిన కె.వి,కె శాస్త్రవేత్తలు

## శాస్త్రవేత్త డా.ఎన్ రాజన్న

మామునూర్ నవంబర్ 1ప్రభాతవార్త:

మామునూర్ కృషి విజ్ఞాన శాస్త్రవేత్త ఎన్ రాజన్న ఆధ్వర్యంలో మంగళవారం రోజున ఖిలా వరంగల్ మండలం రామకృష్ణాపురం గ్రామంలోని రైతుల చేపల చెరువులని సందర్శించడం జరిగింది. కృషి విజ్ఞాన కేంద్రంలో నిరూపించబడిన సాంకేతిక పరిజ్ఞానాన్ని చేపల రైతులకు అందించడం క్షేత్రస్థాయిలో పరిశీలించడంలో భాగంగా చేపల పెంపకంలో సాదారణంగా సోకేటువంటి వ్యాధి రెడ్ డిసీస్ శీతాకాలంలో చేపలకు అత్యధికంగా ప్రబలుతుంది. అయితే కృషి విజ్ఞాన శాస్త్రవేత్తలు ముత్స్య శాస్త్ర విభాగ శాస్త్రవేత్తలు ఈ రెడ్డీస్ వ్యాదులు సోకకుండా చేపల చెరువులను ముందు జాగ్రత్తగా సరైనటువంటి వాటర్ శానిటైజర్స్ ను ఉప్పుని క్రమ పద్ధతిలో చల్లడం వలన వ్యాదులు సోకవు అనే విధానాన్ని రైతులలో క్షేత్రస్థాయిలో ప్రదర్శన చేసి చూపిస్తున్నారు. దీనిలో భాగంగా





రామకృష్ణాపురంలోని ఉదయ్ కిరణ్ రైతు చేపల చెరువును సందర్శించడం జరిగింది. అలాగే చేపల ఎదుగుదలకు కావలసిన ప్రోటీన్ శాతం గురించి సైజును బట్టి చేపలకు ఎంత మేత ఇవ్వాలి అనే అంశాలను రైతుకు వివరించడం జరిగింది. ఈ పరిశీలనలో కె.వి.కె శాస్త్రవేత్తల బృందం పాల్గొన్నారు.

# ముప్పారం వాసికి ఓయూ నుంచి డాక్టరేట్

## హర్షం వ్యక్తం చేసిన గ్రామస్థులు

ధర్మసాగర్, ప్రభాతవార్త



మండలంలోని ముప్పారం గ్రామానికిచెందిన కందుకూరి రాజేందర్‌కు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. యూనివర్సిటీ సీనియర్ ప్రొఫెసర్, కామర్స్ డిపార్ట్‌మెంట్ హెచ్ఓడి చెన్నప్ప పర్యవేక్షణలో ఈ సేవ, ఏపి ఆన్‌లైన్ సర్వీసెస్ అనే అంశం పరిశోధన పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా రాజేందర్‌కు డాక్టరేట్ ప్రకటించినట్లు యూనివర్సిటీ అధికారులు తెలిపారు. రాజేందర్‌కు డాక్టరేట్ ప్రకటించడం పట్ల ముప్పారం గ్రామస్థులు పలువురు హర్షం వ్యక్తం చేస్తూ, రాజేందర్‌కు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాజేందర్‌కు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# మునుగోడు ఉప ఎన్నిక ప్రచారంలో నన్నపునేని

## చౌటుప్పల్‌లో భారీ బైక్ ర్యాలీలో వరంగల్ తూర్పు ఎమ్మెల్యే



ప్రభాతవార్త, పోచమ్మమైదాన్

చౌటుప్పల్ ఇంచార్జ్, వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో మునుగోడు నియోజకవర్గం ఉప ఎన్నికల ప్రచారం చివరి రోజులో భాగంగా ప్రజలు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. చౌటుప్పల్ ప్రాంతంలో గులాబీ శ్రేణులు, యువత భారీగా బాణాసంచా పేల్చుతూ, పూలు చల్లుతూ ఎమ్మెల్యే నరేందర్‌కు ఉత్సాహంగా దారి పొడవునా జనం నీరాజనం పలికారు. అనంతరం చౌరస్తాలో ప్రజలనుద్దేశించి తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపి ప్రభుత్వాన్ని, బిజెపి నాయకులను తూర్పారపట్టుతూ తెలంగాణ ప్రభుత్వం సీఎం కేసీఆర్ ఫ్లోరోసిస్ రక్కసిని పాతరబెట్టి పరిశుద్ధమైన తాగునీళ్లను అందిస్తున్నామని, రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి కృత నిశ్చయంతో ముందుకు సాగుతున్న సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని మరింత బలోపేతం చేసేందుకు గాను టీఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డిని మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిందిగా కోరారు. ఆయన ప్రసంగానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఆయన మాట్లాడుతున్నపుడు ప్రజలు, కార్యకర్తలు నినాదాలతో హోరెత్తించారు. ఈ ర్యాలీలో చౌటుప్పల్ టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సీపీఐ, సీపీఎం నాయకులు, కార్యకర్తలు, యువత అత్యధిక సంఖ్యలోపాల్గొన్నారు.

# కేటీఆర్ రోడ్డు షోలో మున్నూరు కాపులు

## ఎంపీ రవిచంద్ర ఆధ్వర్యంలో రోడ్డు షోకు తరలివచ్చిన మున్నూరు కాపులు





ప్రభాతవార్త, పోచమ్మమైదాన్

మునుగోడు నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం చివరి రోజు టీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు, మంత్రి కేటీ రామారావు నారాయణ పురం మండల కేంద్రంలోని చౌరస్తాలో నిర్వహించిన రోడ్డు షోకు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆధ్వర్యంలో మున్నూరు కాపులు, ప్రజలుపెద్ద సంఖ్యలో తరలివచ్చారు. రోడ్డు షో ప్రారంభానికి ముందు నారాయణ పురం శివార్లలో గులాబీ శ్రేణులు, యువత బాణాసంచా పేల్చుతూ, పూలు చల్లుతూ కేటీఆర్‌కు దారి పొడవునా అపూర్వ స్వాగతం పలికారు. అనంతరం చౌరస్తాలో ప్రజలనుద్దేశించి కేటీఆర్ ప్రసంగిస్తూ కేంద్రంలోని బీజేపి ప్రభుత్వాన్ని ఎండకట్టారు. సీఎం కేసీఆర్ ఫ్లోరోసిస్ రక్కసిని పాతరబెట్టి పరిశుద్ధమైన తాగు నీటిని అందిస్తున్న, రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి కృత నిశ్చయంతో ముందకు సాగుతున్న సమయంలో కేసీఆర్ నాయకత్వాన్ని మరింత బలోపేతం చేసేందుకు గాను టీఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డిని ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిందిగా కోరారు. కేటీఆర్ ప్రసంగానికి ప్రజలు విశేష స్పందనను అందించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు జగదీష్ రెడ్డి, గంగుల కమలాకర్, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీ నవీన్ రావు, ఎమ్మెల్యే కిషోర్, మాజీ ఎమ్మెల్సీ ప్రభాకర్, మున్నూరు కాపు ప్రముఖులు చల్లా హరిశంకర్, వాసుదేవుల వెంకటనర్సయ్య, ఆర్వీ మహేందర్, వాసాల వెంకటేష్, గుండ్లపల్లి శేషగిరి రావు, విజయ్ భాస్కర్, సీపీఐ, సీపీఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# న్యూ ద్యాన్చంద్ హాకి జట్టుకు బహుమతి



మామునూర్ నవంబర్ఏ01 ప్రభాతవార్త

భువనగిరి యాదాద్రి జిల్లాలోని గ్రాస్ రూట్ హాకి ప్రమోషన్ అండ్ డెవలప్‌మెంట్ ఫౌండేషన్ వారి ఆద్వర్యంలో అక్టోబర్ 30న జరిగిన అండర్ 14 టోర్నమెంట్ కం నాకౌట్ పోటీలో మామునూర్ క్యాంపుకు చెందిన న్యూ ద్యాన్చంద్ హాకి జటు కెండవ బహుమతి గెలుచుకుంది. ఈ సంధర్భంగా మంగళవారం నాలుగవ బెటాలియన్ కమాండెంట్ డి.శివప్రసాద్ రెడ్డి గెలిచిన విధ్యార్థులకు మెమోంటోస్ సర్టిపికెట్లను అందజేశారు. బెటాలియన్ తరుపున ఎల్లప్పుడూ క్రీడలకు సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ డి.నరేందర్ రెడ్డి, ఆర్.ఐ లు చంద్రయ్య, నాగేశ్వర్ రావు, రాజ్ కుమార్, అశోక్, ఆర్.ఎస్సై అనిల్, హాకీ జట్టు కోచ్ మహ్మద్ హుస్సేన్, శోభ, కృష్ణవేణి, ప్రిన్సిపాల్ సత్యనారాయణ, చలపతిరావు, హాకీ ప్లేయర్లు నాగరాజు, మన్నే హరీష్, సేతు విక్రమ్, సుధాకర్, హెడ్ కానిస్టేబుల్ నూరీద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# వీరభద్ర దేవస్థానంలో బిల్వ పుష్పార్చన కార్యక్రమం

## 450 జంటలతో పాల్గొన్న మాధవానంద స్వామి

భీమదేవరపల్లి, నవంబర్ 1, ప్రభాతవార్త

తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన వీరభద్రస్వామి దేవస్థానంలో లక్ష బిల్వార్చన పుష్పార్చన కార్యక్రమం వైభవంగా జరిగింది. మంగళవారం బిల్వ పుష్పార్చన కార్యక్రమాన్ని ఆలయ ఈఓ కిషన్ రావు దంపతులతో మాధవానంద స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ బిల్వ పుష్పార్చన కార్యక్రమంలో 450 జంటలు పాల్గొనగా ముఖ్య అతిథులుగా జడ్పీటీసీ వంగ రవి దంపతులు ఎంపీపీ జక్కుల అనిత రమేష్ దంపతులు సర్పంచ్ దూడల ప్రమీల సంపదమపతులు కొత్తకొండ ఎంపీటీసీ యాటపోల రాజమణి శ్రీనివాస్ దంపతులు దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు మాడిశెట్టి కుమారస్వామి దంపతులు ఆకుల పద్మిని వెలుతురు ప్రభాకర్ భూక్య తులసియా మెట్టు సురేందర్ అన్న ఎల్లయ్య కుక్కల ఊదులు వలబోజు వెంకన్న నాగరబోయిన రవి రంగు రాజయ్య నాగపురి సతీష్ శ్రీశైలం మాడిశెట్టి సంపత్ గద్దల బండ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయ చైర్మన్ కాసం రమేష్ గుప్తా దంపతులు గ్రామస్థులు అంచులు సదానందం అనంతల సత్యనారాయణ కంకల సమ్మయ్య ఒప్పుల కుమారస్వామి గోదల సంపత్ సిబ్బంది రామకృష్ణారావు సంజీవరావుమల్లారెడ్డి, సందీప్ శ్రీధర్ భిక్షపతి రాజు రాజమౌళి శ్రీనివాస్ వరంగల్ సేవా సంఘం సభ్యులు సరస్వతీ సేవా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.






## విద్యార్థికి ట్రాక్‌షూట్, స్పోర్ట్స్ షూ అందచేసిన ఏసీపీ, సీఐ లు

**స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు1, ప్రభాతవార్త:**

డివిజన్‌కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో ఇంటర్ ఎంపీసీ మొదటిసంవత్సరం చదువుతున్న విజయగిరి సాయికృష్ణ అనే విద్యార్థికి ఘన్‌పూర్ ఏసీపీ రఘుచందర్, సీఐ రాఘవేందర్



చేతులమీదుగా విద్యార్థికి ట్రాక్‌షూట్, స్పోర్ట్స్ షూ మంగళవారం అందచేశారు. భూపాలపల్లి జిల్లాలోని మలహాలరావ్ మండలంలోని ఎడ్లపల్లి గ్రామానికిచెందిన సాయికృష్ణ నిరుపేద కుటుంబానికి చెందినవాడు అతనికి క్రీడలంటే చాలా ఇష్టం. హ్యాండ్‌బాల్ మొదటిస్థానంలో అలాగే భువనగిరిలో జోనల్‌స్థాయికి రిలే 400/100 గోల్డ్‌మెండల్ సాధించాడు. అలాగే ఈ నెల 9న జరిగే మల్టీ జోనల్‌కు ఎంపికయ్యాడని, అతనికి ట్రాక్‌షూట్, స్పోర్ట్స్ షూ లేకపోవడంతో స్పందించిన ఏసీపీ, సీఐలు విద్యార్థికి తమవంతు సహకారం అందించారు. అనంతరం ఏసీపీ రఘుచందర్ మాట్లాడుతూ సాయికృష్ణ క్రీడలపట్ల ఇంకా కృషి పట్టుదలతో ఆడి మరిన్ని విజయాలు సాధించి తాను పుట్టిన ఊరికి మంచిపేరు తీసుకరావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మాజీ ఉమ్మడి వరంగల్‌జిల్లా ప్రధాన కార్యదర్శి కొలిపాక సతీష్, పొన్న శేఖర్, కుమారస్వామి, పవన్ పాల్గొన్నారు.

## అంకిరెడ్డి గూడెంలో సింగపురం ఇందిర ఇంటింట ప్రచారం

**స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు1, ప్రభాతవార్త:**

మునుగోడు ఉప ఎన్నికల భాగంగా చౌటుప్పల్ మండలం అంకిరెడ్డి గూడెం, జిల్లేడు చెల్క కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతికి మద్దతుగా టీపీసీసీ సభ్యురాలు, కాంగ్రెస్‌పార్టీ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి సింగపురం ఇందిర ఇంటింట ప్రచారం నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన ఈ ప్రచారంలో టీఆర్‌ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల్లో



ముంచిందని, బీజేపీ ప్రభుత్వం దేశాన్ని దోచుక తింటుందని కాంగ్రెస్‌పార్టీ వల్ల గతంలోజరిగిన అభివృద్ధి గురించి ఓటర్లకు వివరించారు. కార్యక్రమంలో భువనగిరి జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ నాయకులు గబ్బెట సర్పంచ్ జిట్టెబోయిన రాజు, రఘునాథపల్లి మండల అధ్యక్షుడు కోళ్లరవి, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గొల్లురి పృథ్వీ, యువజన కాంగ్రెస్ నాయకులు పుల్ల విక్రమ్, కావటి శ్రావణ్ పాల్గొన్నారు.

## మునుగోడులో జోరుగా ఇంటింటి ప్రచారం

**పాలకుర్తి, నవంబరు1, ప్రభాతవార్త:**

మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా మునుగోడులో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతికి మద్దతుగా జిల్లా కాంగ్రెస్‌పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ఇంటింట ప్రచారం నిర్వహించి టీపీసీసీ నాయకత్వంలో జరిగిన మహిళా చైతన్య సమావేశానికి తరలివెళ్లారు. మంగళవారం నిర్వహించిన ఈ ప్రచారంలో టీఆర్‌ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచిందని, బీజేపీ ప్రభుత్వం దేశాన్ని దోచుకతింటుందని కాంగ్రెస్‌పార్టీ వల్ల గతంలో జరిగిన అభివృద్ధి గురించి ఓటర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ ఎస్సీ సెల్‌జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు జలగం కుమార్, నారగోని ఎల్లయ్య, ఎల్.సుధాకర్ పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### - పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల నరేందర్‌రెడ్డి

**స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు1, ప్రభాతవార్త:**

పీఏసీఎస్ తరుపున ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని చైర్మన్ దూదిపాల నరేందర్‌రెడ్డి కోరారు. మంగళవారం మండలంలోని సముద్రాల, రంగరాయగూడెం, అక్కపల్లిగూడెంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ దళారులు చేతులలో మోసపోకుండా ఉండడానికి రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తూ వానాకాలం వడ్లకొనుగోలు కోసం అందుబాటులో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ఏ1గ్రేడ్ క్వింటాకు 2060, కామన్‌గ్రేడ్‌కు 2040రూపాయలు గిట్టుబాటుధరతో ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. కావున రైతులు దళారులను ఆశ్రయించకుండా తమ ధాన్యాన్ని నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకవచ్చి గిట్టుబాటుధర పొందాలని చైర్మన్ తెలిపారు. అదేవిధంగా తమకల్లాల వద్దనేధాన్యం ఆరబెట్టి శుభ్రంచేసి కొనుగోలు కేంద్రాలకు తీసుకరావాలని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకవచ్చే రైతులు తమ ఆధార్‌కార్డు, పాస్‌బుక్, బ్యాంక్ అకౌంట్‌బుక్ తమ వెంట తీసుకరావాలని తెలియచేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు గుండె విమల నర్సయ్య, మోదంపల్లి అనూష, గూడెల్లి అశోక్, జక్కుల పరుశరాములు, కదుదుల జ్యోతి నర్సిరెడ్డి, కాంగ్రెస్‌పార్టీ మండలాధ్యక్షుడు జుకు కుంట్ల శిరీష్‌రెడ్డి, డైరెక్టర్లు చింత ఎల్లయ్య, చల్లసత్తిరెడ్డి సీఈవో ముగ్దుం, ఏఈవోదీపక్, రైతులు జేమ్స్‌రెడ్డి, యార రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## పంచాయతీరికార్డులు అప్‌డేట్ చేయాలి

**బచ్చన్నపేట,నవంబరు1, ప్రభాతవార్త:**

ప్రభుత్వ పథకాలు అర్హులకు అందించడంతోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని రికార్డులు సక్రమంగా నిర్వర్తించాలని జనగామ డీఎల్‌పీవో పార్థసారథి సూచించారు. మంగళవారం ఆలీంపూర్ గ్రామాన్ని సందర్శించి యాప్లో గ్రామానికి మంజూరైన నిధుల వివరాలు పొందుపర్చి రికార్డులను పరిశీలించారు. అనంతరం పల్లెప్రగతిలో చేపట్టిన డంపింగ్ యార్డు, శ్మశానవాటిక, పల్లెప్రకృతి వనం, నర్సరీలను సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని వీధులను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. మంచినీటి ట్యాంకులను ప్రతీ శుక్రవారం క్లోరినేషన్ చేయాలన్నారు. డ్రైనేజీలో చెత్తాచెదారం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. హరితహారంలోనాటిన మొక్కల సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. జనన మరణాలను ప్రతీనెలా ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. పంచాయతీ రికార్డులను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికి అందేలా పంచాయతీలు చర్యలు తీసుకోవాలన్నారు. పంచాయతీ సిబ్బందిపై పర్యవేక్షణ జరుపాలన్నారు. ప్రతీరోజు ఏ వార్డు క్లీనింగ్ చేస్తున్నారో చూడాలన్నారు. ఇంటి, నల్లా పన్నులు ప్రజలు సకాలంలో చెల్లించి గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. పన్నుల చెల్లింపును బాధ్యతగా తీసుకోవాలన్నారు. ఆయన వెంట సర్పంచ్ నరెడ్ల బాల్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి బాల్నె రేవతిగౌడ్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## సర్పంచ్ లింగారెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

**స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు1, ప్రభాతవార్త:**

స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ పరిధిలోని చిల్పూర్ మండలం చిన్నపెండ్యాల గ్రామ సర్పంచ్ లింగారెడ్డిపై అట్రాసిటితోపాటు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీఎస్‌పీ స్టేషన్‌ఘన్‌ఫూర్ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డు రాహుల్‌రాయ్ డిమాండ్‌చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ బతుకుదెరువుకోసం పరాయి ఊరునుంచి వచ్చి కష్టం చేసుకుంటున్న బన్నీ మహరాజ్‌ను ఆదరించాల్సిందిపోయి అవమానించడం సరైన పద్ధతి కాదన్నారు. అందరూ చూస్తుండగానే ఇటీవల నడిరోడ్డుపై చిన్నపెండ్యాల గ్రామ అధికార పార్టీ సర్పంచ్ దళితుడైన బన్నీ మహరాజ్‌ను అసభ్యపదజాలంతో, కులంపేరుతో దూషించినా ఇంతవరకు అతనిపై చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు. అగ్రకుల సర్పంచ్‌ని అనే అహంకారంతో తాను రాగానే కుర్చీలో నుంచి లేవలేదనే నెపంతో సర్దార్ సర్వాయిపాపన్న బిడ్డ బైరి అనిల్‌గౌడ్‌ని కాలితో తన్నడంపట్ల విచారం వ్యక్తంచేశారు. అధికార టీఆర్‌ఎస్‌పార్టీ చిన్నపెండ్యాల సర్పంచ్ తీరును తప్పుబట్టారు. అనిల్‌గౌడ్‌ను బన్నీ మహరాజ్‌ను బహిరంగంగా దూషించిన సర్పంచ్ వారికి బహిరంగ క్షమాపణ చెప్పాలని రాహుల్ రాయ డిమాండ్‌చేశారు. సర్పంచ్‌పై చట్టపరమైన కఠినచర్యలు తీసుకోవాలని పోలీసులకు రాహుల్‌రాయ్ కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి ఇరుగు మహేందర్, ఉపాధ్యక్షులు మోకినపల్లి చక్రపాణి, మండలాల నాయకులు సిరిమల్ల ఉపేందర్, జంగిడి శ్రీను, గడ్డంపవన్ తదితరులు పాల్గొన్నారు.



## పశువులకు వ్యాధినివారణ టీకాలు వేయించాలి

**పాలకుర్తి, నవంబరు1, ప్రభాతవార్త:**

రైతులు పశువులకు ఎలాంటి వ్యాధులు రాకుండా వ్యాధి నివారణ టీకాలు వేయించాలని జనగామ జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ మనోహర్ అన్నారు. మంగళవారం మండలంలోని ఎల్లరాయిని తొర్రూరు గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్థకశాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం, లంపిస్కిన్ వ్యాధి నివారణకు టీకాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన పాడి రైతులకు పశుగ్రాసాల పెంపకం, పశువులకు వస్తున్న జబ్బుల గురించి దూడలకు నట్టల నివారణ గురించి రైతులకు వివరించారు. పాడి పశువులకు గర్భకోశ వ్యాధులకు ఎదకు రాని పవువులకు చూడీ పరీక్షలు చేసి 68పశువులకు చికిత్స చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 48దూడలకు నట్టల నివారణ మందులు వేశారు. 98పశువులకు టీకాలు వేశారు. ఈశిబిరంలో జిల్లా సంచాలకులు డాక్టర్ నర్సయ్య, సర్పంచ్ నాయిని మల్లారెడ్డి, మండల పశువైద్యాధికారి డాక్టర్ శశాంక్‌రెడ్డి, నర్సింహారెడ్డి, సతీష్, ఎంపీటీసీ కౌసల్య, వై.రాజేశ్వరరావు, సమ్మయ్య, బి.మధు, సిహెచ్.సమ్మయ్య, ఎ.వెంకటయ్య, పివి.నర్సింహారావు, పాడిరైతులు కత్తుల రాజు, మహేందర్, సంపత్, ప్రభాకర్, సోమయ్య పాల్గొన్నారు.



## బోర్లగూడెంలో పంటల సాగుపై రైతులకు శిక్షణ

మహాముత్తారం, నవంబర్ 1, ప్రభాతవార్త



మండలంలోని బోర్లగూడెం రైతువేదికలో చిరుధాన్యాలు(జొన్న, సజ్జ, రాగులు, కొర్రలు) పప్పు ధన్యాలు(పెసర, మినుము, శనగ, కంది) ఆయిల్ పామ్ పంట సాగుపై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. గ్రోమోర్ యామన్‌పల్లి నందు పెసర, మినుము, శనగ, కంది విత్తనాలు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో బోర్లగూడెం సర్పంచ్ గంట వనజ, వ్యవసాయాధికారి సతీష్, ఏఈఓ అస్మ, ఆయిల్‌పామ్ సువెన్ కంపెనీ ప్రతినిధి రాందాస్ పాల్గొన్నారు.

## మహాముత్తారం టిఆర్ఎస్ గ్రామ మహిళ కమిటీ ఎన్నిక

### -మహాముత్తారం గ్రామ అధ్యక్షురాలిగా పాగే స్వర్ణలత

మహాముత్తారం, నవంబర్ 1, ప్రభాతవార్త



టిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జెడ్పీ ఛైర్మన్ పుట్ట మధు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా జెడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ ఆదేశాల మేరకు మహాముత్తారం గ్రామ కమిటినీ ఎన్నుకున్నట్లు టిఆర్ఎస్ పార్టీ మండల మహిళ అధ్యక్షురాలు లింగమల్ల రమాదేవి ప్రకటించారు. గ్రామ అధ్యక్షురాలుగా పాగే స్వర్ణలత, ఉపాధ్యక్షురాలుగా లింగమల్ల రాజేశ్వరి, కాసగోని లక్ష్మీ, ప్రధాన కార్యదర్శి దుర్గం కల్పన, ఏనుగు లక్ష్మీ, కార్యదర్శి బౌత్ ఈశ్వరమ్మ, ప్రచార కార్యదర్శి బౌతు అంకమ్మ, కోశాధికారి జోడే మహేశ్వరి, సంయుక్త కార్యదర్శి తొటపల్లి ఆశ్వినిలు ఎన్నుకున్నట్లు ప్రకటించారు. మహాముత్తారం మండల యూత్ అధ్యక్షుడు జాలోత్ జైపాల్ నాయక్, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ రాధారపు స్వామి, మహాముత్తారం గ్రామ కమిటీ దొడ్డ రామచంద్రం, ఉపాధ్యక్షులు రామిల్ల సురేష్, వార్డు పాగే పోచయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పంతకాని లస్మయ్య, ఉపాధ్యక్షుడు వావిల్ల చంద్రయ్య, ప్రధాన కార్యదర్శి మేడిపల్లి సతీష్, మహాముత్తారం టిఆర్ఎస్ పార్టీ కొమ్మెర నాని మనోహర్ రెడ్డి, రె.శంకర్, కొండ దుర్గయ్య, మాడెం స్వామి, కండేల మల్లయ్య, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మల్హార్ ప్రెస్‌క్లబ్ కార్యవర్గం ఎన్నిక..

### -ప్రెస్‌క్లబ్ అధ్యక్షునిగా ముడితనపల్లి ప్రభాకర్

మల్హర్‌రావు, నవంబర్ 1, ప్రభాతవార్త

మండలంలోని కొయ్యూర్ గ్రామ పంచాయతీ పరిధిలో గల నాగులమ్మ ఆలయ ఆవరణలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా టియుడబ్ల్యుజే(ఐజేయు) కోశాధికారి చింతల కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం మండల ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికయ్యింది. గౌరవ అధ్యక్షునిగా చింతల కుమార్ యాదవ్(నవ తెలంగాణ), అధ్యక్షునిగా ముడితనపల్లి ప్రభాకర్(వార్త), ఉపాధ్యక్షునిగా బుర్ర సుధాకర్(ప్రత్యక్షసాక్షి), ప్రధాన కార్యదర్శిగా శనిగల లక్ష్మణ్(మెట్రో), కోశాధికారిగా ఊట్నూరి శ్రావణ్(జనంసాక్షి), కార్యదర్శిగా రాగం కుమార్, కార్గవర్గ సభ్యులుగా చొప్పరి రాజు, మల్కా కార్తీక్ రావు, ఐత వినయ్ ఎన్నికయ్యారు.



## సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ సులభతర్యం

### -కాటారం డిఎస్‌పి గడ్డం రామ్మోహన్ రెడ్డి

మహాముత్తారం, నవంబర్ 1, ప్రభాతవార్త



సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ సులభతర్యమవుతుందని కాటారం డిఎస్‌పి గడ్డం రామ్మోహాణ్ రెడ్డి అన్నారు. మంగళవారం మహాముత్తారం మండలంలో ప్రజాప్రతినిధులకు సీసీ కెమెరాల ఉపయోగం పట్ల అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు దోహదపడుతాయన్నారు. సీసీ కెమరాలు ఉంటే ఆగ్రామంలో నేరాలు ఎక్కువగా జరుగబోవని, ఒకవేళ జరిగితే ఇట్టే పసిగట్టే అవకాశాలు ఉంటాయన్నారు. అనంతరం డిఎస్‌పిగా పదవి బాధ్యతలు చేపట్టకా మండలానికి మొదటి సారిగా రావడంతో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావు,జెడ్పీటీసీ, ఎంపిటీసీలు, సర్పంచ్‌లు, ఎస్ఐ రమేష్, సిఆర్పిఎఫ్ డిఎస్‌పి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడాకారుడికి ఘనంగా సన్మానం

చిట్యాల, నవంబర్ 1, ప్రభాతవార్త



మండలంలోని నైన్‌పాక హైస్కూల్ విద్యార్థి జంగా అంజు వర్ధన్ టెన్నిస్, క్రికెట్ క్రీడల్లో క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి జాతీయ క్రీడలకు ఎంపికయ్యాడు. ఈమేరకు మంగళవారం విద్యార్థి జంగ అంజు వర్ధన్‌ను మరింత ప్రత్సోహించేందకు జెడ్పీటీసీ సాగర్, సర్పంచ్ లక్ష్మీ, ఎంపిటీసీ రమేష్, ఉపాధ్యాయులు వాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్య యుడు సుధాకర్, పిఈటీ లింగయ్య, ఎస్ఎంసీ ఛైర్మన్ దేవేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు స్వాతి, లావణ్య, సాంభయ్య, శ్రీధర్, రాజశేఖర్, రమేష్, సతీష్, శ్రీధర్, సీఆర్‌పిలు తిరుపతి, అశోక్, విద్యార్థులు పాల్గొన్నారు.

## నగర అభివృద్ధి పనులను పరిశీలించిన కమీషనర్ ప్రావీణ్య

ప్రభాతవార్త, పోచమ్మమైదాన్



జీడబ్ల్యూఎంసీ ఆధ్వర్యంలో పలు డివిజన్లలో చేపడుతున్న అభివృద్ధి పనులను మంగళవారం నగర కమీషనర్ ప్రావీణ్య పరిశీలించి వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జీడబ్ల్యూఎంసీ పరిధిలో పూర్తయిన అభివృద్ధి పనులను బిల్లుల చెల్లింపు నిమిత్తం పరిశీలించారు. ఈసందర్భంగా కమీషనర్ 16వ డివిజన్‌లోని కీర్తి నగర్ ప్రాంతంలో నిర్మించిన పార్క్, అంతర్గత సీసీ రోడ్,మురుగుకాలువలను పరిశీలించారు. అనంతరం పోచమ్మమైదానం, దేశాయిపేట్, గొర్రెకుంట, వెంకట్రామ టాకీస్, హంటర్‌రోడ్‌లోని నందిహిల్స్, ప్రాంతాల్లో భవన నిర్మాణ అనుమతుల నిమిత్తం స్థలాలను కమీషనర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిటీ ప్లానర్ వెంకన్న, బల్దియా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు శ్రీనివాస రావు, డీఈ రవికిరణ్, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.




## టిఆర్ఎస్ అంకుషాపూర్ మహిళ గ్రామ కమిటీ ఎన్నిక

కాటారం, నవంబర్ 1, ప్రభాతవార్త



మండలంలోని అంకుషాపూర్ గ్రామంలో టిఆర్ఎస్ మహిళ గ్రామ కమిటీని ఏర్పాటు చేసుకున్నట్లు టిఆర్ఎస్ పార్టీ మండల మహిళ అధ్యక్షురాలు అఉబాక సుజాత అన్నారు. టిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జెడ్పీ ఛైర్మన్ పుట్ట మధు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా జెడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ ఆధ్వర్యంలో అంకుషాపూర్ మహిళ గ్రామ కమిటీని ఏర్పాటు చేసుకున్నట్లు మంగళవారం తెలిపారు. గ్రామ మహిళ అధ్యక్షురాలుగా దుర్గం సుకన్య, ఉపాధ్యక్షురాలుగా ముక్కెర స్వప్న, కార్యదర్శిగా ఇస్రత సమ్మక్క, సంయుక్త కార్యదర్శిగా ఉర్సు స్వరూప, ప్రచార కార్యదర్శిగా దేవ బీరక్క, కోశాధికారిగా కొండదుర్గ లక్ష్మీ, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఐలి రాజబాబు-సుమలత, ఉపసర్పంచ్ ప్రమీల, వార్డు సభ్యులు రాజబాబు, రమేష్, రాజయ్య, ఫైజా పాషా, శివ కుమార్, సుధాకర్, సోదారి శంకర్‌లు, సీనీయర్ నాయకులు పాల్గొని ఎన్నుకున్నారు.

## గోల్డ్‌లోన్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

రాయపర్తి, నవంబర్ 1, ప్రభాతవార్త



ఎస్బీఐ వ్యవసాయ గోల్డ్‌లోన్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ మేనేజర్ సురేష్ మంగళవారం ఒక పత్రిక ప్రకటణలో తెలియజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ గోల్డ్‌లోన్ అత్యంత తక్కువ డ్డీతో డాక్యుమెంటేషన్ చార్జీలు, ప్రాసెసింగ్ ఫీజులు లేకుండా ఇవ్వడం జరుగుతందన్నారు. ఈ రుణమేల అక్టోబర్ 31 నుండి నవంబర్ 4 వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. వివరాలను బ్యాంకులు సంప్రదించాలన్నారు.

## మృతురాలి కుటుంబానికి బియ్యం పంపిణి

రాయపర్తి, నవంబర్ 1, ప్రభాతవార్త

మండలంలోని కాట్రపల్లి గ్రామంలో కత్తివెంకటమ్మ ఇటీవల మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను సర్పంచ్ బోనగారి ఎల్లయ్య పరామర్శించి 50కేజిల బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మండల శ్రీధర్, నాయకులు గుమ్మడి రాజు, శ్రీనివాస్, చెనబోయిన యాకయ్య తదితరులు పాల్గొన్నారు.






## ముల్కనూర్‌లో ఉచిత నేత్ర వైద్య శిబిరం

భీమదేవరపల్లి, నవంబర్ 1, ప్రభాతవార్త



ముల్కనూర్ ప్రైవేట్ కళాశాలలో ఉచిత నేత్ర వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. మంగళవారం ప్రైవేట్ కళాశాల ప్రిన్సిపల్ ఎదులాపురం మొగిళి సురభి దయాకర్ రావు చిత్రపటానికి పూలమాలవేసి అనంతరం మాట్లాడుతూ సురబి ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకాధ్యక్షులు సురభి దయాకర్ రావు జయంతి సందర్భంగా వాసన్ ఐ కేర్ సెంటర్ హన్మకొండ వారి సహాయంతో ఉచిత నేత్ర వైద్యశిభిరాన్ని ఏర్పాటు చేసి గ్రామ ప్రజలు 150మందికి 200 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించామని ప్రిన్సిపల్ తెలిపారు.

## రిసార్ట్ ఫ్యామిలీ రిలీఫ్ కోసమే

**-యజమాని వంశీధర్ రెడ్డి**

భీమదేవరపల్లి, నవంబర్ 1, ప్రభాతవార్త




విలేజ్ స్టే రిసార్ట్ ఫ్యామిలీ రిలీఫ్ కోసమే ఏర్పాటు చేశామని యజమాని వంశీధర్ రెడ్డి తెలిపారు. మంగళవారం యజమాని ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతూ నిరాధార ఆరోపణలతో కొన్ని పత్రికలు ప్రచురితమయ్యాయని రిసార్ట్‌పై బురద చల్లడం కోసమే అసత్య ఆరోపణ చేస్తున్నారని 22 ఎకరాల వ్యవసాయ భూముల్లో నాలుగు ఎకరాల రిసార్ట్ కోసం గ్రామ పంచాయితీ అనుమతి జిల్లా టౌన్ ప్లానింగ్ అధికారితో అనుమతి ఫుడ్ ఇన్స్పెక్టర్ అనుమతి అన్ని అనుమతులతో నిర్వహిస్తున్నామని రిసార్ట్ యజమాని తెలిపారు. కుటుంబ సభ్యులతో మానసిక ఉల్లాసం ఆనందం కోసమే రిసార్ట్ ఏర్పాటు చేశామని అసాంఘిక కార్యకాలపాల కోసం కాదని ఆవేదన వ్యక్తం చేశారు.

## కవి సమ్మేళనంలో సుధాకర్‌కు ఘన సన్మానం

ధర్మసాగర్, నవంబర్ 1, ప్రభాతవార్త

యాదగిరి నరసింహాస్వామి పద్మశాలి భవన్‌లో జరిగిన యాదాద్రి కవితోత్సవం, జాతీయ శతాధిక కవి సమ్మేళనంలో మండలంలోని ఎల్కతుర్తి గ్రామానికి చెందిన బేరే సుధాకర్‌ను ఘనంగా సన్మానించారు. పర్వతగిరిమండలం బురుగుమల్ల ప్రభుత్వ పాఠశాలలో తెలుగు భాషోపాధ్యాయులగా పనిచేస్తున్న సుధాకర్ కవి సమ్మేళనంలో పాల్గొని తన నైపుణ్యాలను ప్రదర్శించారు. ఇందుకుగాను శ్రీశ్రీ అంతర్జాతీయ సాహిత్య, సాంస్కృతిక, సామాజిక కళావేదిక అధ్యక్షులు కత్తికొండ ప్రతాప్, నేతాజీ, కే.రమాదేవి ఆధ్వర్యంలో పలువురు సుదాకర్‌ను శాలువా కప్పి షీల్ట్, ప్రశంసాపత్రాలతో ఘనంగా సన్మానించారు.



## గతంలో అప్పులు ఇప్పుడు ఆనందం

**-ఒక్కరి కోసం అందరూ అందరి కోసం ఒక్కరు నినాదంతో సంఘాల అభివృద్ధి**

**-స్వయం సహాయక మహిళా సంఘాలతో ప్రతి ఒక్కరూ అభివృద్ధి చెందవచ్చు**

**-సభ్యురాలు సబిత**



భీమదేవరపల్లి, నవంబర్ 1, ప్రభాతవార్త

వ్యవసాయంతో అప్పులైన కుటుంబం స్వయం సహాయక సంఘాలతో ఆనందంగా జీవిస్తున్నామని మహిళా సంఘ సభ్యురాలు రాచకొండ సబిత ఆనందం వ్యక్తం చేశారు. భీమదేవరపల్లి మండలం ముస్తాపూర్ గ్రామానికిచెందిన రాచకొండ సబిత స్వయం సహాయక సంఘంలో చేరి దినదినం ఆర్థిక అభివృద్ధి చెందిన సక్సెస్ స్టోరిని వివరించారు. రాచకొండ సబిత భర్త రాజు వ్యవసాయ భూమిలో వ్యవసాయం చేసుకుంటూ బంగారం తాకట్టు పెట్టి అందినంత అప్పులు చేసి వ్యవసాయం చేసిన అప్పులు తీరక పిల్లల్ని ఉన్నత చదువులు చదివించలేకపోతున్న సమయంలో 20 సంవత్సరాల క్రితం భరతమాత మండల సమైక్యలో సంబంధించిన ఆమని స్వయం సహాయ సంఘం చేరి రూ. 30ల సభ్యత్వ రుసుముతో రెండు వేల రూపాయల అప్పు తీసుకుని కుటుంబ అవసరాలను వెచ్చించి అనంతరం పొదుపు చేసుకుంటూ ఈ తాకట్టు లేకుండా అధిక అప్పు తీసుకొని వ్యవసాయం చేసుకునే ధైర్యం కలగడంతో సంఘంలో రూ. 1,50,000/-లు అప్పు తీసుకొని వ్యవసాయం చేసుకుని కుటీర పరిశ్రమగా ఆయిల్ మిల్ ఏర్పాటు చేసుకుని పల్లి నువ్వులు సన్‌ఫ్లవర్ వంటి నూనె గింజలను సేకరించి స్వచ్ఛమైన ఆయిల్‌ను అందిస్తూ నమ్మకాన్ని నేర్పించడంతో కష్టంతో ఆర్థిక అభివృద్ధి చెందుతూ కుటుంబ అవసరాలను వ్యవసాయ ఖర్చులను తన భర్తతో సమానంగా కుటుంబాన్ని ఆదుకుంటూ తన పిల్లలకు ఉన్నతమైన విద్యను అందించి స్వయంసేవక మహిళా సంఘాల్లో ఒక్కరి కోసం అందరూ అందరి కోసం ఒకరి నిర్ణయంతో అందరం విజయం సాధిస్తూ మిగతా సంఘాలకు స్ఫూర్తిగా నిలిచామని గతంలో అప్పులు ఉన్న ఇప్పుడు అప్పులు లేకుండా ఉన్నామని ఆనందం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ స్వయం సహాయక సంఘ సభ్యురాలుగా ఉన్న మహిళలు ఆర్థిక పరిపుష్టి పొంది కుటుంబాలను అభివృద్ధి చేసుకోవాలని సబితా అన్నారు. సంఘ సభ్యులు సబిత స్వయం సహాయక సంఘాలను చేరి ఆర్థిక అభివృద్ధి చెందిన ఆదర్శంగా ఉందని జిల్లా అధికారులైన డాక్టర్ గిరిధర్ డీపీఎం ప్రకాష్ ఏపీఎం దేవానంద్ సిసి నాగమణి సహానందం అభినందించారు.

## బీజేపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ పై టీఆర్ఎస్ గుండాల దాడిని ఖండిస్తున్నాం

**-కేసీఆర్ ఎన్నికుట్రలు చేసిన మునుగోడు ఉప ఎన్నికల్లో బీజేపి గెలుపు తథ్యం**

**-ఓటమి భయంతోనే టీఆర్ఎస్ భౌతిక దాడులకు పాల్పడుతున్నారు.**

**-బీజేపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు**



ప్రభాతవార్త, పోచమ్మమైదాన్

మునుగోడు ఉప ఎన్నిక చివరి రోజు ప్రచారంలో భాగంగా బీజేపి జాతీయ కార్యవర్గ సభ్యులు హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ పై టీఆర్ఎస్ గుండాల దాడిని ఖండిస్తున్నామని బీజేపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు అన్నారు. ఆయన మాట్లాడుతూ బీజేపి నాయకులు మునుగోడు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈటల కాన్వాయ్ పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెరాస పార్టీ నాయకులు ఓడిపోతున్నామనే ఆక్రోషంతో పక్క ప్రణాళికతోనే ఈటల పై దాడి చేయించారని ఆయన మండిపడ్డారు. ఎంతో ప్రజాదరణ కలిగిన బీసీ నేత బలహీన వర్గానికి చెందిన నాయకుడిపై దాడి హేయమైన చర్య అని మునుగోడులో భారీ మెజార్టీతో బీజేపి అభ్యర్థి రాజగోపాల్‌రెడ్డి గెలవబోతున్నాడని ఆయన ధీమా వ్యక్తం చేశారు అంతేకాకుండా తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకుంటున్న కేసీఆర్‌కు బీజేపి చేతిలో చెంప పెట్టు తప్పదని హెచ్చరించారు.

## రాహుల్‌గాంధీ జోడోయాత్రలో నర్సంపేట చిన్నారి

నర్సంపేట, నవంబర్ 1, ప్రభాతవార్త

జోడో యాత్రలో నర్సంపేట చిన్నారి మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వేషాదారణలో రాహుల్‌గాంధీతో కలిసి పలువురిని ఆకట్టుకుంది. షాద్‌నగర్ నియోజకవర్గంలోని తిమ్మాపూర్ గ్రామంలో స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వేషాదారణలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని రాజేందర్ కుమార్తె బత్తిని వర్షిత ఆకట్టుకొని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జోడో యాత్రలో పాల్గొని నడిచారు. ఈ జోడో యాత్రలో నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డితో పాటు పిసిసి సభ్యులు పెండెం రామానంద్, పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్, పాల్గొన్నారు.



## సైబర్ నేరాలను నియంత్రించాలి

నర్సంపేట, నవంబర్ 1, ప్రభాతవార్త




ఆన్‌లైన్ అడ్డాగా జరుగుతున్న సైబర్ నేరాలను ప్రతి ఒక్కరు నియంత్రించాలని ఎస్ఐ సురేష్ అవగాహన కల్పించారు. ఇటీవల కాలంలో జరుగుతున్న సైబర్ నేరాలపై బిట్స్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. అపరిచిత ఫోన్ కాల్స్, మేసేజ్లు, అపరిచిత మేయిల్స్‌కి ఎట్టి పరిస్థితిల్లోనూ రెస్పాండ్ కావద్దని, మీ యొక్క ఓటీపీ నంబర్లను పాస్‌వార్డులను వేరే వారికి షేర్ చేయకూడదని, అదేవిధంగా, ఆన్‌లైన్‌లో లోన్ అప్లికేషన్‌ల ద్వారా లోన్స్ ఇస్తామని చెప్పే లింక్‌లను నమ్మవద్దని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హరిచరణ్, ఏవో సురేష్‌లు పాల్గొన్నారు.

## అమరవీరుల ఆశయ సాధనకై పునరంకితమవుదాం

**- ఈ నెల 1 నుండి 9 వరకు అమరవీరుల సంస్మరణ సభలు**

**- ఎన్డీ సబ్ డివిజన్ కార్యదర్శి హెచ్ లింగన్న**

*మహబూబాబాద్ రూరల్, నవంబర్, 01, ప్రభాతవార్త:*

భూమి కోసం, భుక్తి కోసం భూస్వాముల ఆగడాలను అంతం చేయడం కోసం పేద ప్రజల పక్షాన పోరాడి అమరులైన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరము నడుం బిగించి పోరాడాలని సిపిఐ (ఎంఎల్)

న్యూడెమొక్రసీ మహబూబాబాద్ సబ్ డివిజన్ కార్యదర్శి హలావత్ లింగ్యానాయక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మాధవన్న, రంగదాసుల స్థూపాల వద్ద ఎర్రజెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎందరో అగ్రనేతలు పీడిత ప్రజల హక్కుల కోసం నిరంతరం కృషి చేసి తమ ప్రాణాలను అర్పించారని, వారి ఆశయ సాధనకోసం దున్నేవాడికే భూమి కావాలని, పేద ప్రజల విముక్తి కోసం. వారి ఆశయ సాధన కోసం నిరంతరం పోరాడే బాధ్యత మనపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్కె బాబన్న, సామ పాపయ్య, లక్ష్మయ్య, కోటేష్, జబ్బార్, పద్మ, కవిత, కొలిపాక ఐలయ్య, వెంకన్న, రజిత, యాకాంబ్రం, ఉప్పలయ్య, సుబ్బారావు, లాలు, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

**............ కంబాలపల్లిలో**

మండలంలోని కంబాలపల్లి గ్రామంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమొక్రసీ ఆధ్వర్యంలో ఈ నెల 1 నుండి 9 వరకు నిర్వహించే అమరవీరుల సంస్మరణ సభల వారోత్సవాలలో భాగంగా ర్యాలీ నిర్వహించి సభను నిర్వహించారు. అలాగే సంద్రాలగూడెం, కంబాలపల్లి ప్రాంతంలో సురేష్న్న స్థూపం వద్ద జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ బాబన్న, సాయిలు, కిష్టయ్య, రామన్న, బండారి ఐలయ్య, హలావత్ లింగన్న, పాపయ్య, లింగయ్య, కోటేష్, యాకయ్య దేవేందర్, సత్యం, దుర్గయ్య, అశోక్, తదితరులు పాల్గొన్నారు.



## కందికొండ జాతర ఏర్పాట్లపై సమీక్ష

**- ఎంపీపి గుగులోతు పద్మావతి రవినాయక్**

*కురవి, నవంబర్, 01, ప్రభాతవార్త:*

ప్రతి సంవత్సరం కార్తీకపౌర్ణమి రోజు నిర్వహించే శ్రీ లక్ష్మీ నర్సింహస్వామి జాతరను విజయవంతం చేయాలని ఎంపీపి గుగులోతు



పద్మావతి రవినాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని కందికొండ గుట్ట వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నిర్వహించే కందగిరి జాతరను ఈ నెల 9న జరగనుండడంతో ఆలోపు జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా రోడ్లు, మంచినీటి వసతి కల్పించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, అదేవిధంగా జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఆటంకం కలగకుండా పోలీసు శాఖ ఆధ్వ ర్యంలో తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కొము రయ్య, తహశీల్దారు ఇమ్మాన్యుయల్, ఎంపీడీవో సరస్వతి, మరిపెడ సిఐ సాగర్, ఎక్సైజ్ సిఐ రమేష్ చందర్, సర్పంచ్ వద్దూరి పద్మ, ఎంపీటీసి దేవేందర్, సీరోలు ఎస్సై నరేష్, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

## పంచారామ క్షేత్రానికి బస్సు ప్రారంభం

**- ప్రయాణీకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**- మహబూబాబాద్ డిపో మేనేజర్ జె. విజయ్**

*మహబూబాబాద్ రూరల్, నవంబర్, 01, ప్రభాతవార్త:*

కార్తీక మాసాన్ని పురస్కరించుకొని పంచారామ క్షేత్రానికి మహబూబాబాద్ డిపో నుండి బస్సు సర్వీసును నడుపుతున్నట్లు డిపో



మేనేజర్ జె. విజయ్ తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసి డిపో నుండి ఆంధ్రప్రదేశ్‌లోని అమరావతి, భీమవరం, పాలకొల్లు, ద్రాక్షా రామం, సామర్లకోట ప్రాంతంలో ఉన్న పంచారామ శివ క్షేత్రాలను భక్తులు దర్శించుకునేందుకు బస్సు సర్వీసును నడపడం జరుగుతుందని అందుకు ప్రయాణీకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అదేవిధంగా అద్దె ప్రాతిపదికన బస్సు సౌకర్యం కల్పించడం జరుగుతుందని డిపో మేనేజర్ విజయ్ తెలిపారు. రాత్రి 9 గంటలకు డిపో నుండి బస్సు బయలుదేరుతుందని, తీర్ధయాత్రలకు వెళ్లే భక్తులకోసం ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు.

## బిజెపి పాలనలో దళితులపై దాడులు

**- సిపిఎం జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్**

*మహబూబాబాద్ రూరల్, నవంబర్, 01, ప్రభాతవార్త:*

మనువాద, మతోన్మాద బిజెపితో భారత రాజ్యాంగానికి ప్రమాదం పొంచి ఉందని, దేశంలోనే బిజెపి పాలనలో దళితులపై దాడులు



జరుగుతున్నాయని సిపిఎం జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పెనుగొండ జగన్నాథ భవనంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలను బిజెపి రెచ్చగొట్లే విధంగా అనేక దాడులు చేస్తూ ప్రజలను విడదీసి విద్వేషాలకు పాల్పడుతుందని, రాజ్యాంగ రిజర్వేషన్లు రద్దు చేయాలని చూస్తుందని ఆరోపించారు. అంబానీ, ఆదానీ ఆస్తులు పెరుగుతూ దేశ ప్రజలు మాత్రం పేదరికంలో జీవిస్తున్నారని సోమాలియా దేశం కంటే ఆకలిచావులో మనదేశం ప్రపంచంలోనే 131 స్థానంలో నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో సూర్నపు సోమయ్య, సమ్మెట రాజమౌళి, రజాక్, మధు, వెంకటేష్, బ్రహ్మాచారి, కృష్ణాచారి, నగేష్, బాలు, రాము, రహీమ్, జాని, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి నెల చివరి రోజున సివిల్ రైట్స్‌డే నిర్వహించాలి

**- అధికారులన ఆదేశించిన జిల్లా కలెక్టర్ కె. శశాంక**

*మహబూబాబాద్, నవంబర్, 01, ప్రభాతవార్త:*

ప్రతి నెలలో చివరి రోజున సివిల్ రైట్స్‌డేను తప్పనిసరిగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అధికారులన ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో కాన్ఫరెన్సు హాల్లో ఎస్సీ, ఎస్టీ, విజిలెన్స్ కమిటీ సమావేశంలో జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్‌తో కలిసి పరిష్కారం అవగాహన వంటి కార్యక్రమాలపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ చట్టాలపై గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని, ఎస్టీ, ఎస్సీ లబ్ధిదారులకు అమలు చేసే కళ్యాణలక్ష్మి, కులాంతర వివాహాలు వంటి అభివృద్ధి పథకాల పురోగతిపై సమీక్షించుకోవాలని, జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని, ప్రధానంగా షెడ్యూలు జనాభా అధికంగాఉన్న ప్రాంతాలను గుర్తించి సమావేశాలు ఏర్పాటుచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూలు కులాల అభివృద్ధి అధికారి సన్యాసయ్య, కమిటీ సభ్యులు వ్యవసాయ శాఖాధికారి ఛత్రునాయక్, జిల్లా వైద్య శాఖాధికారి హరీష్‌రాజ్, ఎస్టీ, ఎస్సీ సెక్షన్ అధికారి పుల్లారావు, తదితరులు పాల్గొన్నారు.






## వ్యాధుల పట్ల విద్యార్థులు జాగ్రత్తలు వహించాలి

*గార్ల, నవంబర్1 ప్రభాతవార్త:*

జన్యుపరమైన, మానసికపరమైన, సీజనల్ పరంగా వచ్చే వ్యాధుల పట్ల విద్యార్థులు, యువత ప్రత్యేక జాగ్రత్తలు వహించాలని ఆర్‌బిఎస్‌కె




వైద్యురాలు డాక్టర్ సాయిలక్ష్మి సూచించారు. రాష్ట్రీయ బాలల స్వస్థ కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వ్యాధులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కళాశాల ప్రిన్సిపాల్ ఆర్. గోవిందరావు అద్యక్షతన అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అనంతరం ఆమే మాట్లాడుతు పుట్టిన నాటి నుండి 18సంవత్సరాల వయస్సున్న విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని సంబందిత మందులను ఇవ్వడం జరుగుతందని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతియేటా ఆర్‌బిఎస్‌కె ద్వారా మండలంలోని విద్యాసంస్థలలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో కళాశాల అద్యాపకులు డాక్టర్ కొప్పిశెట్టి సురేష్, జోగ్యానాయక్, వేముల రవీందర్, గొడుగు సోమన్న, తోట నాగేశ్వరావు, రాంబాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి యు.శ్రీనివాస్, ఏ.ప్రసాద్, స్రవంతి, సుజాత, పి.నాగేశ్వరావు, సిబ్బంది విమల, అంబేద్కర్, రాజశేఖర్, తదితరులున్నారు.

## రాష్ట్రమహాసభలను జయప్రదం చేయండి

*గార్ల, నవంబర్1 ప్రభాతవార్త:*

పిడిఎస్‌యు తెలంగాణ రాష్ట్ర మూడవ మహాసభలను జయప్రదం చేయాలని పిడిఎస్‌యు మండల అద్యక్షులు నరేష్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక బాలికల ఉన్నత పాఠశాల ఆవరణంలో మహాసభలను విజయవంతం చేయాలని పోస్టర్లను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు కళాశాల, పాఠశాలల విద్యార్థులు ఎదర్కోంటున్న సమస్యల పట్ల ఎన్నో ఉద్యమాలు త్యాగాలు చేస్తున్న పిడిఎస్‌యు ఈనెల 4, 5వతేదీలలో వరంగల్ పట్టణంలో రాష్ట్రమహా సభలను నిర్వహించడం జరుగుతుందని, రాష్ట్ర నలుమూలల నుండి విద్యార్థి ప్రతినిధులు పాల్గొంటారని, ఈమహాసభలలో విద్యా వ్యతిరేక విధానాలు, శాస్త్రీయ విద్య సాధించే ధిశగా నూతన విధానాల రూపకల్పన చేసి చర్చించడం జరుగుతుందని, అధికసంఖ్యలో విద్యార్థులు, మేధావులు, ప్రజావాదులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి మునగాల మహేష్ కుమార్, అఖిల, సింధు, మేఘన, తదితరులున్నారు.



# కాలుష్యంలేని సంచులనే వినియోగిద్దాం : ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు

**నెల్లికుదురు,నవంబర్ 1,ప్రభాతవార్త**

పర్యావరణం కాలుష్యం కాకుండా ఉండేందుకు,కాలుష్యంలేని సంచుల (క్యారి బ్యాగ్)లనే వినియోగిద్దామని స్థానికి ఎంపిపి ఎర్రబెల్లి మాదవి నవీన్‌రావు పిలుపునిచ్చారు.సోమవారం మండలంలోని ఎంపిపిఎస్ పడమటి గడ్డతండాలో లయిన్సుక్లబ్ ఆధ్వర్యంలో పరా ్యవరణ సహిత బ్యాగులతోపాటు నోటు పుస్తకాలను పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేశారు.ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ...ప్రస్తుతం ప్లాస్టిక్ పర్యావరణానికి పెద్ద సమస్యగా మారిందన్నారు.ప్లాస్టిక్ వాడకంలేని పర్యవరణాన్ని ప్రపంచం కోరుకుంటు ందన్నారు.ప్రతి రోజు ప్రతి చిన్న వస్తువును కొనుగోలు చేసినా,క్యారి బ్యాగ్ రూపంలో వాడకం పెరిగిపొతుండటంతో, తెలి యకుండాను ప్రమాధాన్ని మనకుమనమే వెంటతెచ్చుకుంటున్నా సంగతిలా ఉందన్నారు.ప్లాస్టిక్ సంచులను సరిగ్గా పారవేయకపోతే ఇవన్నీ పల్లెలు,పట్టణాలు అనే తేడా లేకుండా డ్రైనేజీ వ్యవస్థలోకి చేరి నీటికి అడ్డుపడటంతో అపరిశుభ్రమైన వాతావరణాన్ని కలుగచేస్తు నీటి ద్వార వచ్చే వ్యాదులకు నాందిపలుకుతున్నాయన్నారు.ఇదే విదంగా ప్లాస్టిక్ డ్రైనేజీలోనే కాకుండా భూమిలో చేరి ఇంకిపోకపోవడంతో విషదాతువులన్నీ అయా ప్రదేశాలో ్లని భూమితోపాటు నీటిలో చేరి విషతుల్యం చేస్తు సకల జీవుల ఆరోగ్యాల మీద ప్రభావం చూపుతున్నాయన్నారు.అందకు ప్లాస్టిక్‌లేని పర్యావరణ సహిత బ్యాగులను వాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఎచ్ఎం స్వామి,ప్రైమరి సూ ్కల్ ఎచ్ఎం సంపత్‌రావు,లయన్స్‌క్లబ్ బాద్యులు లింగమూర్తి,మధు, పాఠశాల ఎచ్ఎం ప్రేమ్‌చంద్,గణేష్,దయాకర్



## తండాలను జి.పిలుగా చేసిన ఘనత కేసీఆర్‌దే

**పెద్దవంగర,నవంబర్ 01,ప్రభాతవార్త**

తండాలను గ్రామపంచాయితీలుగా చేసిన ఘనత కేసీఆర్‌దేనని మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పడమటి తండా గ్రామానికి చెందిన ధారవత్ బిక్నకు రూ.42వేల5వందల రుపాయల సీయం సహాయనిధి చెక్కును సర్పంచ్ ధారవత్ రాజేందర్ తో కలిసి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు.గత ప్రభుత్వాలు గిరిజనులను పట్టించుకోలేదని, తండాలను గ్రామపంచాయితీలుగా ప్రకటించిన ఘనత సీయం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు.

ఆర్థిక స్థోమత లేక అనారోగ్యాల బారిన పడుతున్న పేదలకు కార్పోరేట్ వైద్యంతో స్వస్థత పొందేందుకు వైద్య ఖర్చుల నిమిత్తం సీయం సహాయ నిధి పథకం ఎంతో తోడ్పాటును అందిస్తున్నదన్నారు.మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహాకారంతో ఆపదలో ఉన్నా ప్రతి ఒక్కరిని ఆపన్న హస్తాన్ని అందిస్తూ పేదలకు అండగా నిలుస్తురన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్ ,మండల అధికార ప్రతినిధి బానోతు సోమన్ననాయక్,నాయకులు బుజ్జమ్మ,సుంకరి అంజయ్య,మైబు,రాయరపు స్వామి,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## 9వరకు అమరవీరుల సంస్మరణ సభలు

**నెల్లికుదురు,నవంబర్ 1,ప్రభాతవార్త**

నేటి నుండి ఈ నెల 9వరకు అమరవీరుల సంస్మరణ సభలు నిర్వహించుకోనున్నట్లు సిపిఐఎంఎల్ ప్రజాపంథ నెల్లికుదురు సబ్ డివిజన్ కార్యదర్శి ఇరుగు అనీల్ తెలిపారు.మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ.. .ప్రతి సంవత్సరం నవంబర్ 1నుండి9వరకు అమరుల చేసిన సేవలను స్మరి ంచుకుంటూ సంస్మరణ సభలను నిర్వహించుకునే కార్యక్రమంలో బాగంగా మండలంలోని ఆలేరు స్టేజీవద్ద ఉన్న అమరుడు కామ్రేడ్ గణపతి స్థూపంపై జెండాను ఎగురువేసి,ఘన నివాళ్ళర్పించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రజలకు కనీస మౌళిక సమస్యలు పరిష్కరించేవరకు విప్లవోద్యమం సాగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సమైఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఈర్ల వెంకన్న,పివైఎల్ నాయకులు కావటి రమేష్,ఏఐఎంకెఎస్ నాయకులు వెంకన్న,క్రిష్ణ,అమరుడు గణపతి కుటుంబం తదితరులు పాల్గొన్నారు.




## క్రీఢా ప్రాంగణం స్థల సేకరణకు పరిశీలన

**నెల్లికుదురు,నవంబర్ 1,ప్రభాతవార్త**

మండల కేంద్రంలో క్రీఢాప్రాంగణకు స్థల సేకరణను చేస్తున్నట్లు స్థానిక తహాశీల్దార్ యోగీశ్వర్‌రావు,ఎంపిడిఓ శేషాద్రీ తెలిపారు.ఈ సందర్భ ంగా వారు విలేకరులతో మాట్లాడుతూ...తెలంగాణ ప్రభుత్వం యువకులు, విద్యార్థులను ఆటల్లో ప్రోత్స హించేందుకు చేపడుతున్న క్రీడా ప్రాంగణంను మ ండల కేంద్రంలో ఏర్పాటు చేయడానికిగాను ప్రభుత్వ కళాశాల గ్రౌండ్‌తోపాటు,మోడల్‌స్కూల్‌లో ఉన్నటువంటి గ్రౌండ్‌ను పరిశీలించామన్నారు.తదుపరి నిర్ణయం మేరకు ఉన్నతాధికారులకు నివేదిక పంపనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బీరవెళ్ళి యాదగిరిరెడ్డి,మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్,పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు,ఈజిఎస్ టిఏ,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం

**చిన్నగూడూరు, నవంబర్, 01, ప్రభాతవార్త**

ఇటీవల మండలంలోని ఉగ్గంపల్లి గ్రామానికి చెందిన దారమల్ల నాగేశ్వరరావు మృతి చెందగా అందుకు అతని కుటుంబం ఆర్థిక పరిస్థితులలో ఉండడం వలన గ్రామానికి చెందిన సర్పంచ్, ఎంపీటీసి, గ్రామస్తులు మంగళవారం ఆర్థిక సాయాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బీసు పుల్లమ్మ మల్లేశం, ఎంపీటీసి భర్తపురం ఉదయమ్మ కొమెరెల్లి, గ్రామ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు యాకి నాయక్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఇస్మాయిల్ పాషా, యూత్ అధ్యక్షులు భర్తపురం సాయి, ఉపాధ్యక్షులు జక్కుల మురళి, నాయకులు మల్లయ్య, వెంకటేశ్వర్లు, యాకూబ్ రెడ్డి, రాజు, జోసెఫ్, రమేష్, వెంకన్న, శ్రీను, నాగరాజు, సాగర్, మల్సూర్, యాకన్న, హరీష్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.






## విద్యార్థులకు సమతుల్య ఆహారం మేలు

**నెల్లికుదురు,నవంబర్ 1,ప్రభాతవార్త**

విద్యార్థినీ,విద్యార్థులకు సమతుల్య ఆహారం ఆరోగ్యవంతమైన శారీరక



ఎదుగుదలకు ఎంతో మేలు చేస్తుందని అమ్మ దీవెన చారిటబుల్ ట్రస్టు చైర్మెన్ జీవనవీణ రచయిత్రి సంకెనపల్లి కీర్తనరెడ్డి అన్నారు.మంగళవారం స్థానిక మోడల్‌స్కూల్‌లో అమ్మ దీవెన చారిటబుల్ ట్రస్టు ద్వార సుమారు 750మంది విద్యార్థినీ,విద్యార్థులకు తాను చేస్తున్న సామాజిక సేవలో బాగంగా పండ్లను పంపిణీ చేస్తున్నట్లు ట్రస్టు చైర్మెన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్,ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కుల కోసం పోరాడుదాం

### - ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బి. అజయ్

**మహబూబాబాద్, నవంబర్, 01, ప్రభాతవార్త:**

కార్మికుల హక్కుల సాధన కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలను ఎండగడుతూ హక్కులను సాధించుకుందామని




ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బి. అజయ్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పట్టణ, మండల ఏఐటియుసి ప్రధమ మహాసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో, జిల్లాలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై అనునిత్యం పోరాడు దామని, కార్మికుల చట్టాలను మోడీ ప్రభుత్వం కాలరాస్తుందన్నారు. బిజెపి మోడీ కేవలం ఆదాని, అంబానీలకే చట్టాలను అమలుచేస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం ఏఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రేషపల్లి నవీన్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్, వీరవెల్లి రవి, నర్రా శ్రావణ్, వెలుగు శ్రావణ్, సోమయ్య, వంకాయలపాటి జకరయ్య, గుగులోతు రాము, లావుడ్యా, బిచ్చు, బాలాజి, తండ సందీప్, బూర్గుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## సరైన పత్రాలు చూపి వాహనాలు తీసుకెళ్లాలి

**మహబూబాబాద్ అగ్రికల్చర్, నవంబర్, 01, ప్రభాతవార్త:**

పోలీసులు వివిధ కేసులలో పట్టుకున్న వాహనాలను మహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖాధికారి వెబ్‌సైట్లో పూర్తి వివరాలను పొందుపర్చడం జరిగిందని వాహన యజమానులు ఆరు నెలల లోగా సరైన పత్రాలు చూపించి వాహనాలను తీసుకెళ్లాలని ఆర్ఐ (ఎంటీవో) పూర్ణచందర్ మంగళవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ ఆదేశాల మేరకు జిల్లాలోని వివిధ పోలీస్‌స్టేషన్లో ఉన్న వాహనాలను గుర్తించి యజమానులు వాటి సరైన పత్రాలను చూపించాలని పూర్తి సమాచారం కోసం 87126 56916ని సంప్రదించాలని కోరారు.



## శివాలయంలో ఆకాశదీపారాధన

**గూడూరు, నవంబర్ 1, ప్రభాతవార్త**

పవిత్ర కార్తీక మాసంలో అంత్యంత ప్రాధాన్యతనిచే ్చ ఆకాశ దీప ఆవిష్కరణ వేడుకను స్థానిక సనాతన శివాలయంలో ప్రతి నిత్యం నిర్వహి



స్తున్నారు. కార్తీకమాసారంభానికి సూచికగా ఈ ఆకాశదీపాన్ని ఆవిష్క రించడం ఆనవాయితీ. హరిహరులకు ప్రీతిపాత్రమైన మాసంగా చెప్పుకునే కార్తీకమాసంలో అనంతుడు, సర్వవ్యాప్తియైన ఆ శ్రీమన్నారయణుడిని ప్రసన్నం చేసుకునేందుకు భక్తులు ఆకాశదీపాన్ని అలంకరిస్తారు. ఇంటింటికి ఇది సాధ్యపడని పరిస్థితిలో కార్తీకమాస పూజలు నిర్వహించే ఆలయాల్లో ఈ ఆకాశదీపాన్ని ఎగురవేస్తారు. గూడూరులోని కాకతీయుల కాలం నాటి శివాలయంలో ప్రతి సంవత్సరం కార్తీకమాసోత్సవాలు నిర్వహిస్తారు. ఇందులో భాగంగా ఈ సంవత్సరం కూడా ఆలయంలో కార్తీకమాస వేడుకలు నిర్వహిస్తున్న క్రమంలో తొలిరోజునాడే ఆకాశదీపానికి పూజలు నిర్వహించి ఆవిష్కరించారు. ప్రతి నిత్యం చీకటి పడే సమయంలో ఆకాశదీపాన్ని ఆవిష్కరించే ప్రక్రియలో భాగంగా మంగళవారం కూడా ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తుల శివనామస్మరణ మధ్య అర్చకులు ఆకాశదీపాన్ని ఆవిష్కరించారు. ఆలయంలోని గర్భగుడిలో ఉన్న శివలింగానికి అభిషేకాలు నిర్వహించారు. ఏకశిలపై విగ్రహాల రూపంలో కొలువుదీరి ఉన్న శివపార్వతులను దర్శించుకొని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత

**గూడూరు, నవంబర్ 1, ప్రభాతవార్త**

మండలంలోని చకృతండా గ్రామంలో రెండు రోజుల క్రితం మృతి చెందిన




పుప్పాల కృష్ణ కుటుంబ సభ్యులను మంగళవారం సర్పంచ్ బానోతు మంగబాలాజీ ఆధ్వర్యంలో పరామర్శించారు. ఈ సందర్భంగా తమ వంతు సాయంగా కుటుంబ సభ్యులకు క్వింటా బియ్యాన్ని అందజేసారు. కృష్ణ కుటుంబానికి టిఆర్ఎస్పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లింబా, టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు లక్కం సంజీవతో పాటు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## నర్సరీల అభివృద్ధికి కృషి చేయాలి

**కేసముద్రం, నవంబర్ 1, ప్రభాతవార్త**

మండలంలోని అన్ని గ్రామాల్లో నర్సరీల నిర్వహణ సమర్థవంతంగా చేపట్టడంతో పాటు అవసరమైన అన్ని రకాల మొక్కలను విస్తృతంగా పెంచి వాటి పరిరక్షణకు వనసేవకులు కృషి చేయాలని ఎంపిడిఓ రోజారాణి కోరారు. మండలంలోని వనసేవకులకు ధనసరి ఫారెస్టు నర్సరీలో మంగళవారం నిర్వహించిన ఒకరోజు శిక్షణాశిబిరాన్ని ఎంపిడిఓ ప్రారంభించి మాట్లాడారు. వచ్చే సంవత్సరం హరితహారం కింద గ్రామాలలో మొక్కలు నాటే లక్ష్యానికి అనుగుణంగా నర్సరీలలో మొక్కలు సిద్ధం చేయాలన్నారు. నర్సరీలో ప్రతికూల వాతావరణాన్ని తట్టుకొని మొక్కలు కాపాడుకునే మెళుకువల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ రఘుపతిరెడ్డి, ఎపిఓ నరేష్, ఎఫ్బిఓ నవీన్, టిఎలు, పంచాయతి కార్యదర్శులు, ఎఫ్ఎలు పాల్గొన్నారు.



## క్రీఢామైదానం ఏర్పాటు చేయాలని వినతి

**గార్ల, నవంబర్1 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం వివిధ రకాల కేటగిరిలలో ఉద్యోగపోస్టులను భర్తిచేస్తున్నందున శరీరవ్యాయామం పెంపొందించుకోవడానికి సరియైన



క్రీఢామైదానం ఎంతో అవసరమని తక్షణమే మండల కేంద్రంలో క్రీఢామైదానం ఏర్పాటుకు పూనుకోవాలని తెలంగాణ యాదవ మహసభ జిల్లా అద్యక్షులు సూత్రపు రాజు మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ రవీందర్‌కు వినతిపత్రం అందించి కోరారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు మండల కేంద్రంలో క్రీఢామైదానం లేకపోవడంతో వ్యాయామం, దేహదారుఢ్య పరీక్షలకు ఎంపిక కోసం సరియైన వసతి లేకపోవడంతో రోడ్ల వెంట అవస్థలు పడుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. తక్షణం మండల కేంద్రంలో క్రీఢామైదానం ఏర్పాటు చేసి నిరుద్యోగ యువత ఉద్యోగాల ఎంపికకు సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో బత్తిని సంపత్, గంగావత్ అరుణ్, లచ్చు, సాయి, తదితరులు ఆయన వెంట ఉన్నారు.

## ఆలస్యం చేయక దృవీకరణ పత్రాలను జారిచేయాలి

**గార్ల, నవంబర్1 ప్రభాతవార్త:**

పోలీస్ కానిస్టేబుల్, ఎస్సై పోస్టులకు సన్నదం అవుతున్న మండల పరిధిలోని ధరఖాస్తులు చేసుకున్న అర్హులైన అభ్యర్థులకు ఆలస్యం చేయక వెనువెంటనే సంబందిత దృవీకరణ పత్రాలను జారిచేయాలని మానవ హక్కుల పరిరక్షణ సంస్థ జిల్లా సెక్రటరీ ఏసుమల్ల రాజశేఖర్ అన్నారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రాముకు వినతి పత్రం అందించారు. ఈసంద ర్బంగా ఆయన మాట్లాడుతు ఈనెల 10వరకు పార్ట్-2 దృవీకరణ పత్రాల పరిశీలన ఉన్నందున ధరఖాస్తులు చేసుకున్న నిరుద్యోగ అభ్యర్థులకు త్వరగా జారిచేసి సహకరించాలని, సమయానికి పత్రాలు అందకపోతే బంగారు భవిష్యత్‌ను కోల్పోయే ప్రమాదం ఉందని ఆయన కోరారు.



## గెస్ట్ లెక్చరర్‌కు దరఖాస్తుల ఆహ్వానం

**జనగామ, నవంబరు1, ప్రభాతవార్త:**

జనగామ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల కో-ఎడ్యుకేషన్ జనగామ నందు ఎంఎల్‌టి ఒకేషనల్‌లో బోధించుటకై ఎంబీబీఎస్, బీహెచ్ఎంఎస్, బీఫార్మసీ, ఎంఎస్సీ బయోకెమిస్ట్రీ, ఎంఎస్సీ మైక్రో బయాలజీ, ఎంబీఎస్‌లలో ఏదైనా విద్యార్హతలు గల అభ్యర్థులు ఈనెల 4(శుక్రవారం) సాయంత్రం 4గంటల వరకు ఆసక్తిగల అభ్యర్థులు తమ యొక్క దరఖాస్తులను కళాశాల కార్యాలయంలో అందచేయగలరని ప్రిన్సిపాల్ కోరారు. పూర్తి సమాచారానికి 9347877828ను సంప్రదించగలని తెలిపారు.

## నైపుణ్యం కలిగిన విద్యార్థులకు ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగాలు

### - జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి సన్యాసయ్య

**మహబూబాబాద్ నెహ్రూసెంటర్, నవంబర్, 01, ప్రభాతవార్త:**

జిల్లాలో నైపుణ్యం కలిగిన విద్యార్థినీ విద్యార్థులకు అర్హతను బట్టి ప్రైవేట్ కంపెనీలలో ఉద్యోగావకాశాలు లభిస్తాయని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి సన్యాసయ్య, నలంద డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ డా॥ దోలి సత్యనారాయణ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కళాశాల ఆవరణలో జాబ్‌మేళాను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## విఓఎల సంఘం అధ్యక్షురాలిగా సునిత

**కేసముద్రం, నవంబర్ 1, ప్రభాతవార్త**

మండల విఓఎల సంఘం అధ్యక్షురాలిగా తాళ్లపూసపల్లి గ్రామానికి చెందిన విఓఎ తీగల సునితను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండ లంలోని 52 గ్రామైక్య సంఘాలకు చెందిన విఓఎలు మంగళవారం మండల కేంద్రంలో సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా మేడి లక్ష్మి, ఉపాధ్యక్షుడిగా చాగంటి శ్రీనివాస్, సహాయ కార్య దర్శిగా లక్ష్మణ్‌నాయక్, కోషాధికారిగా వచ్చాల సాంబయ్య, గౌరవ అధ్యక్షుడిగా భూక్య నెహ్రూనాయక్‌లు ఎన్నిక య్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు ఐకెపి అధికారులు, విఓఎలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యవర్గ ఎన్నికలో ఎంపిఎం రాజీర్‌తో పాటు పలువురు సిసిలు పాల్గొన్నారు.



## సంక్షేమ నిధులు సద్వినియోగపరచాలి

**కేసముద్రం, నవంబర్ 1, ప్రభాతవార్త**

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి కేటాయించిన నిధులు భవన నిర్మాణ కార్మికులకే ఖర్చు చేయాలని సిఐటియు మండల కార్యదర్శి జల్లె



జయరాజు డిమాండ్ చేసారు. మండలంలోని విలేజి కేసముద్రంలో మంగళవారం నిర్వహించిన భవన నిర్మాణ కారి ్మక సంఘ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. లేబర్ కార్యాలయాల్లో పెండింగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈనెల 8, 9 తేదీల్లో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరిగే భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. మొదటి రోజు నిర్వహించే ర్యాలీలో పెద్ద సంఖ్యలో భవన నిర్మాణ రంగానికి చెందిన కార్మికులందరు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేసారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు ఎడెల్లి మల్లేషం, ఎస్కే పాషా, పెండెల లక్ష్మణ్‌రావు, మేకల వెంకన్న, గీస పిచ్చయ్య, ఆంజనేయులు, యాకయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి

### - ఏసీపీ కె.దేవేందర్‌రెడ్డి

**జనగామటౌన్, నవంబరు1, ప్రభాతవార్త:**

రౌడీసీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని జనగామ ఏసీపీ కె.దేవేందర్‌రెడ్డి సూచించారు. జనగామ పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం జనగామ ఏసీపీ కె.దేవేందర్‌రెడ్డి జనగామ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈసందర్భంగా ఏసీపీ దేవేందర్‌రెడి ్డ మాట్లాడుతూ రౌడీషీటర్లందరూ సత్ప్రవర్తనతో మెలగాలని, ఎలాంటి క్రిమినల్ కేసులలో ఎలాంటి ప్రమేయం ఉండకూడదని, రౌడీసీటర్లకు సంబంధించి ఎలాంటి కేసులు నమోదైనా వారిపై కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. కౌన్సిలింగ్ నిర్వహణ కార్యక్రమంలో సీఐ ఎ.శ్రీనివాస్, ఎస్ఐలు ప్రవీన్, జీనత్, రుక్మాచారి, శ్రీనివాస్, ఏఎస్ఐ సాంబరెడ్డి, కానిస్టేబుల్ మల్లేశ్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలి



### జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

విజిలెన్స్ కమిటీ నూతనంగా ఏర్పాటు చేసిన తరువాత మొదటిసారిగా జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అధ్యక్షతన కమిటీసభ్యులతో మంగళవారం సాయంత్రం సమీక్షసమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్ఎఫ్ఎస్సీ యాక్ట్ 2013ప్రకారం జిల్లాలోని 12మండలాల్లో 1,61,235, రేషన్‌కార్డుదారులకు 4127.886 మెట్రిక్ టన్నుల ఉచిత బియ్యం ఎంఎల్ఎస్ పాయింట్ల ద్వారా సరఫరాచేస్తున్నట్లు, జిల్లాలో 695అంగన్‌వాడీ కేంద్రాలకు ఎఫ్ఆర్కె బియ్యం అందిస్తున్నట్లు ఎండిఎం, పాఠశాలకు, హాస్టల్‌కు సన్నబియ్యం సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. విజిలెన్స్ మండలస్థాయి కమిటీ వేసి వినియోగదారులకు అందుతున్న సేవల గురించి తనిఖీ చేయాలన్నారు. రేషన్ దుకాణాల్లో బోర్డులపై స్టాక్‌నమోదు చేసి బయోమెట్రిక్ ద్వారా సరుకులు పంపిణీ చేయాలన్నారు. ఎలాంటి ఇబ ్బందులు లేకుండా వినియోగదారులకు సేవలు అందించాలని ఆయన అన్నారు. స్వయంగా వినియోగదారులకు ఇంటికివెళ్లి సోషల్ ఆడిట్‌చేసి క్రమం తప్పకుండా నివేదికలు సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరుకులు పంపిణీ చేయాలన్నారు. ప్రజాపంపిణీ వ్యవస్థలో ఎలాంటి ఇబ్బందులు వచ్చిన వెంటనే డీజీఆర్వోకు ఫిర్యాదులు చేయవచ్చునన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్, డీసీఎస్‌వో రోజారాణి, డీఎం సంధ్యారాణి, డీఆర్‌డీవో పీడీ జి.రాంరెడ్డి, జడ్పీ సీఈవో వసంత, జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్‌జయంతి, డీఈవో రాము, విజిలెన్స్ కమిటీ సభ్యులు జి.అనిత, ఈ.రాజేశ్వరి, ఎస్సీ ఈడీ కోర్నెలియాస్, రేషన్‌డీలర్ల అధ్యక్షుడు కిరణ్‌రెడ్డి, డీటీలుసంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రారంభమైన రాష్ట్రస్థాయి క్రీడలు

### గెలుపోటములు సహజం
### క్రీడల్లో పాల్గొనడమే ప్రాధాన్యతగా గుర్తించాలి
### జిల్లా కలెక్టర్ కె. శశాంక



**కురవి, నవంబర్, 01, ప్రభాతవార్త:**

విద్యార్థులలో దాగి ఉన్న క్రీడానైపుణ్యతను వెలికి తీయడం కోసం ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖ ద్వారా ఈ నెల 1వ తేది నుండి 4 వరకు నిర్వహించే రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలను మండలంలోని ప్రభుత్వ ఏకలవ్య మోడల్ గురుకుల పాఠశాల నందు మంగళవారం అధికారులు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కె. శశాంక, ఏటూరు నాగారం ఐటిడిఎ పివో అంకిత్‌తో కలిసి జ్యోతిప్రజ్వలన చేసి జాతీయ నాయకులు చిత్రపటాలకు పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏకలవ్య అంటేనే గురువు లేని విద్య అని ప్రేరణతో లక్ష్యాన్ని ఎంచుకొని క్రీడా స్పూర్తితో విజయం సాధించాలన్నారు. ఎంతోమంది అంచెలంచెలుగా జిల్లా స్థాయి నుండి క్రీడల్లో రాణించినవారేనని ఇదే స్పూర్తితో రాష్ట్ర స్థాయిలో కూడా గెలుపొంది జాతీయ స్థాయిలో విజయం సాధించి జిల్లా కీర్తిని చాటాలన్నారు. అలాగే ఏటూరు నాగారం ఐటిడిఎ పివో అంకిత్ మాట్లాడుతూ క్రీడలు కూడా ఎంతో అవసరమని, యల్లారెడ్డిపేట క్రీడాకారులు బెంగుళూరులో జరిగే క్రీడల్లో 80 మంది క్రీడాకారులు పాల్గొన్నారన్నారు. విద్యార్థినీ విద్యార్థులు బాగా చదవాలని కోరారు. ఈ కార్యక్రమంలోఓ ఆర్డీవో కొమురయ్య, ఎంపీపి గుగులోతు పద్మావతి, రఘు, స్వర్ణలత, చంద్రశేఖర్, రాజ్యలక్ష్మి, సరిత, సర్పంచ్ నూతక్కి పద్మ, ఎంపిటీసి భాస్కర్, అధికారులు హరీష్‌రాజ్, సూర్యనారాయణ, సుధాకర్, ఎర్రయ్య, సత్యవతి, ఎంపీడీవో సరస్వతి, తహాశీల్దారు ఇమ్మాన్యుయల్, తదితరులు పాల్గొన్నారు.





# మాయమవుతున్న పట్టా భూములు

**మండలంలో రెవెన్యూ భూలీలలు..**

**డబ్బులు ఇచ్చుకో,పట్టాబుక్కు తీసుకో....**

**భూమి ఓక్కరిది,రిజిస్ట్రేషన్ మరోక్కరికి చేసిన వైనం**

**భూమిపై హక్కు ఉన్న,దిక్కులేని స్థితిలో అసలైన రైతు**

**తహాశీల్దారు కార్యాలయం చుట్టూ తిరిగిన పట్టించుకోని అధికారులు**

**అలస్యంగా వెలులోకి వచ్చిన వైనం**

**దంతాలపల్లి, ప్రభాతవార్త**

తాత,ముత్తాతల నుండి భూమిపై సర్వ హక్కులు ఉండటమే కాకుండా వ్యవసాయ సేద్యం చేసుకుంటున్న రైతులకు తెలవకుండానే కొంతమంది ఆర్థిక,అంగ,రాజకీయ అండ ఉన్న బడా నాయకులు అమాయక రైతుల భూములను అధికారుల సహకారంతో గుట్టుచప్పుడు కాకుండా కాసులు ఇచ్చి పట్టా చేయించుకుంటున్నారు.దీంతో ఎంతో మంది నిజమైన రైతులు అధికారులు కాసులకు కక్కుర్తి పడి చేస్తున్న తప్పిదం వలన అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇలాంటి సంఘటనే దంతాలపల్లి మండల కేంద్రానికి చెందిన రైతు నాగిరెడ్డి పాపయ్య అనే రైతుకు సర్వే నెం.379/2/1 లో య.1.08 గుంటల భూమిని అనేక సంవత్సరాల నుండి సాగుచేసుకుంటున్నారు. ఈ క్రమంలోనే తహాశీల్దారు కార్యాలయంలో కొంతమంది అధికారులు కాసులకు కక్కుర్తి పడి పాపయ్యకు పట్టా ఉన్నప్పటికీ ఇతర ప్రాంతాలకు చెందిన సంబంధం లేని వ్యక్తి, భూమిపై ఎలాంటి ఆధారం లేకున్నా అధికారులు రావుల రవీందర్ రెడ్డి అనే వ్యక్తికి పట్టా ఇచ్చారు. అయితే గత కొన్ని నెలల క్రితం పాపయ్య అనే రైతు పనుల కోసం తహాశీల్దారు కార్యాలయానికి వెళ్తే నీ పేరు మీద భూమి లేదు. మరోవ్యక్తి పేరు పట్టా ఉన్నది అంటూ అధికారులు చెప్పడంతో ఆ రైతు ఒక్కసారిగా లబోదిబోమంటూ తన వద్ద ఉన్న తాత, ముత్తాతల నుండి వచ్చిన వారసత్వపు భూమిపై హక్కు పత్రాలతో పాటు పట్టా పాస్‌పుస్తకమును స్వయంగా తీసుకువచ్చి అనేక మార్లు అధికారులకు చూపించిన ఫలితం లేకుండా పోయింది. అప్పటి నుండి మోసపోయిన రైతు పాపయ్య అనేక సార్లు తహాశీల్దారు కార్యాలయం చుట్టూ తిరుగుతున్నప్పటికీ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. అదే సమయంలో పాపయ్యకు జరిగిన అన్యాయాన్ని రైతులతో పాటు ఇతర సామాన్య ప్రజలు కూడా తీవ్రంగా ఖండిస్తున్నారు. అధికారులు కాసులకు కక్కుర్తి పడి ఒకరి భూమిని మరొకరి పేరు మీద చేయడం



వల్లనే అనేకమంది రైతులకు అన్యాయం జరుగుతుందని ఇలాంటి అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని భూమిపై అన్ని హక్కులు ఉన్న నిజమైన రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

**గతంలో రైతు భూమిపై ఫిర్యాదు చేశారు : డిప్యూటీ తహాశీల్దారు శివాని**

గతంలో రైతు నాగిరెడ్డి పాపయ్య తన భూమిని మరోవ్యక్తి పేరు మీద పట్టా చేశారని మాకు ఫిర్యాదు చేశారు.ఈ విషయాన్ని పూర్తి స్థాయిలో పరిశీలించి రైతుకు న్యాయం చేస్తాం.

# ఎంసీహెచ్‌లో అపరిశుభ్రత

### పట్టించుకోని అధికారులు
### దుర్వాసనతో ఇబ్బందుల్లో గర్భిణీలు




**జనగామ, ప్రభాతవార్త:**



మాతాశిశు ఆరోగ్యకేంద్రం జనగామ(చంపక్‌హిల్స్)లో వైద్యులు, అధికారుల పర్యవేక్షణ కరువై అపరిశుభ్రతకు దారితీస్తుందని గర్భిణీలు, బాలింతలు వాపోతున్నారు. రోజువారిగా తీయాల్సిన చెత్తను రోజు తీయకపోనూ బాలింతలు,గర్భిణీలు, ఆపరేషన్ థియేటర్లలో వినియోగించిన బాత్రూమ్ నీరు వెళ్లవలసిన పైపులు పగిలిపోయాయి. దీంతో ఆస్పత్రి ఆవరణంలో తీవ్ర దుర్గంధం వెదజల్లుతూ దోమలు, కుక్కలు స్వైరవిహారం చేస్తుడటంతో



ఎంసీహెచ్‌కు వచ్చేవారికి ఇబ్బందులు తలెత్తుతున్నాయని పలువురు వాపోతున్నారు. ఇదిలా ఉండగా ఎంసీమెచ్‌లో సానిటేషన్ విభాగంపై సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో ఆస్పత్రి అత్యావసర మార్గం ఎంట్రిలోనే పగిలినపైపులతో గోడలపై మురుగు నీరుపారుతున్న వైనం, గోడలపై సజ్జలపై పెరిగిన గడ్డి దృశ్యాలు కొట్టొస్తున్నట్లు కనిపిస్తుంది. ఇప్పటికైనా అధికారులపై చరయలు తీసుకుని దావఖానలో మెరుగైన సానిటేషన్ ఏర్పాటు చేయాలని కలెక్టర్‌ను గర్భిణీలు, బాలింతలు వారి సహాయకులు కోరుతున్నారు.

# గ్రామాభివృద్ధి పనులను తెలుసుకున్న ట్రేని కలెక్టర్లు



**దుగ్గొండి, నవంబర్ 1, ప్రభాతవార్త**

మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో ట్రేని కలెక్టర్లు గ్రామ సస్యలను ట్రేని కలెక్టర్లు విజయశ్రీ, శుభం అగర్వాల్, వర్ష, విశ్వాస, మనీష్‌కుమార్‌లు గ్రామంలో తిరిగారు. డాక్టర్ ఎంఆర్‌సిహెచ్‌ఆర్‌డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ తెలింగాణ ఆలిండియా సర్వీస్ సెంటర్ సివిల్ సర్వీసెస్ నాలుగో బ్యాచ్‌కు చెందిన సెక్యూరిటీ విలేజ్ స్టడీ ప్రోగ్రామ్‌పై శిక్షణ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి రైతుల పంటల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెట్టుబడి ఎంత పెట్టారు. ఎంత దిగబడి వస్తుందని రైతుల సమస్యలను తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు ఏవిధంగా అందుతున్నాయి. మిషన్‌భగీరథ నీరు ప్రతి ఇంటికి వస్తున్నాయా వివరాలు అడిగి తెలుసుకున్నారు. గీతాకార్మికుల కులవృత్తిని గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాండవుల సురేందర్, ఎంపివో శ్రీధర్‌గౌడ్, ఎంపిటిసి మామునూరి సుమన్, ఏవో దయాకర్, పంచాయతీ కార్యదర్శి కొండాయిల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.